AKHANDA BHOOMI
అఖండ భూమి
సంచలన దినపత్రిక
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు,
నియోజకవర్గం ఇన్చార్జీలు, మండల విలేకరులు కావలెను.
జర్నలిజంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
కొత్తవారికి అవకాశం కలదు.
మరిన్ని వివరాలకు వెంటనే సంప్రదించండి.

యం. ఈశ్వరయ్య గారు
ఇట్లు
అఖండ భూమి
చీఫ్ ఎడిటర్
కర్నూలు జిల్లా,
ఆంధ్రప్రదేశ్
సెల్ : 9441626873,, 8333857773

AKANDA BHOOMI    RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య    సంచలన దినపత్రిక


శ్రీ శ్రీ శ్రీ పోలతల అక్కదేవతలు

సంపుటి : 02   సంచిక : 258,  ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య  పేజీలు : 08,  వెల రూ. 2 రూ/  గురువారం 26-09-2024  సెల్ : 9441626873 , 8333857773

Published From kurnool : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

## కోర్టులు అప్రమత్తంగా ఉండాలి.. జడ్జిలు అలాంటి వ్యాఖ్యలు చేయొద్దు



దేశంలో న్యాయస్థానాలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, న్యాయమూర్తులు పక్షపాత వ్యాఖ్యల జోలికి పోవొద్దని దేశ ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ వ్యాఖ్యానించారు.

న్యూఢిల్లీ, : దేశంలో న్యాయస్థానాలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, న్యాయమూర్తులు పక్షపాత వ్యాఖ్యల జోలికి పోవొద్దని దేశ ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ వ్యాఖ్యానించారు. కర్ణాటక న్యాయమూర్తి అభ్యంతరకర వ్యాఖ్యల సుమోటో కేసు విచారణ ముగింపు సందర్భంగా మిగతా..2లో

## కొనసాగుతున్న రెండో విడత పోలింగ్

జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బుధవారం రెండో విడత పోలింగ్ కొనసాగుతుంది.

ఈ ఎన్నికల పోలింగ్ ఉదయం 7.00 గంటలకు ప్రారంభమైంది.



జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బుధవారం రెండో విడత పోలింగ్ కొనసాగుతుంది. ఈ ఎన్నికల పోలింగ్ ఉదయం 7.00 గంటలకు ప్రారంభమైంది. దీంతో పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు బారులు తీరారు. ఈ విడతలో రాష్ట్రంలో ఆరు జిల్లాలోని మొత్తం 26 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ నిర్వహిస్తున్నారు.శ్రీనగర్: జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బుధవారం రెండో విడత పోలింగ్ కొనసాగుతుంది. మిగతా..2లో

## విశాఖను 5వ అతిపెద్ద ఆర్థిక నగరంగా మార్చడమే లక్ష్యం




- విశాఖలో ప్రారంభమైన సీఐఐ ఇన్ఫ్రాస్ట్రక్చర్ సమ్మిట్ – 2024
- కాన్ఫిడరేషన్స్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్ ( సీఐఐ) ఆంధ్రప్రదేశ్ చాప్టర్ ఆధ్వర్యంలో విశాఖపట్నంలోని నోవటెల్ వేదికగా "ఫోకస్ ఆన్ ఆపర్చునిటీస్, ఫైనాన్స్ గ్రోత్ డెవలప్మెంట్ ఫ్యూచర్" అంశంపై నిర్వహిస్తున్న ఇన్ఫ్రాస్ట్రక్చర్ సమ్మిట్ 2024 బుధవారం ఉదయం ప్రారంభమైంది.
- వైజాగ్–చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్, విశాఖపట్నం–రాయ్పూర్ ఇండస్ట్రియల్ కారిడార్ ప్రణాళికాబద్ధమైన ఈస్ట్ కోస్ట్ ఎకనామిక్ కారిడార్లో కీలకమైన భారతదేశం యొక్క మొట్టమొదటి కోస్టల్ కారిడార్ గోల్డెన్ క్వాడ్రిలాటరల్తో అనుసంధానించబడి, తూర్పు భారతదేశాన్ని నడపడంలో కీలక పాత్ర పోషించడానికి సిద్ధంగా ఉంది.

కాన్ఫిడరేషన్స్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్ ( సీఐఐ) ఆంధ్రప్రదేశ్ చాప్టర్ ఆధ్వర్యంలో విశాఖపట్నంలోని నోవటెల్ వేదికగా "ఫోకస్ ఆన్ ఆపర్చునిటీస్, ఫైనాన్స్ గ్రోత్ డెవలప్మెంట్ ఫ్యూచర్" అంశంపై నిర్వహిస్తున్న ఇన్ఫ్రాస్ట్రక్చర్ సమ్మిట్ 2024 బుధవారం ఉదయం ప్రారంభమైంది.ఈ కార్యక్రమానికి అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, రోడ్లు భవనాల శాఖామంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రోడ్లు, రైల్వేలు, వంతెనలు, మురుగునీటి పారుదల వ్యవస్థ, నీటి సరఫరా, విమానాశ్రయాలు, ఓడరేవులు, పట్టణ రైలు జలవిద్యుత్లో గణనీయమైన మౌలిక సదుపాయాల అభివృద్ధి కి ప్రణాళికలు తయారు చేస్తుందని, విశాఖపట్నం "సిటీ ఆఫ్ డెస్టినీ" భారతదేశంలోని తూర్పు తీరంలో అభివృద్ధి చెందుతున్న పారిశ్రామిక నగరమని, ఇది ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో ఒకటిగా నిలిచిందని అన్నారు. వైజాగ్–చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్, విశాఖపట్నం–రాయ్పూర్ ఇండస్ట్రియల్ కారిడార్ ప్రణాళికాబద్ధమైన ఈస్ట్ కోస్ట్ ఎకనామిక్ కారిడార్లో కీలకమైన భారతదేశం యొక్క మొట్టమొదటి కోస్టల్ కారిడార్ గోల్డెన్ క్వాడ్రిలాటరల్తో అనుసంధానించబడి, తూర్పు భారతదేశాన్ని నడపడంలో కీలక పాత్ర పోషించడానికి సిద్ధంగా ఉంది. విధానం." మిగతా..2లో

## రూ.400 కోట్లు.. నిజంగా

# చరిత్ర సృష్టించారు

### జీరో కరప్షన్, జీరో మ్యానిపులేషన్.. మా విధానం



### పిల్లల కోసం నీళ్లడిగితే ఇవ్వలేని పరిస్థితి చూశా

### తన జీవితంలో అలాంటి విపత్తును ఎన్నడూ చూడలేదన్న చంద్రబాబు

### ఓ పక్క క్లౌడ్ బరస్ట్.. మరోవైపు బుడమేరు వరద

### విపత్తులను హ్యాండిల్ చేయడంలో కొత్త ఒరవడి సృష్టించాం

### విజయవాడ 38వ వార్డులో వరద సాయంపై గొడవ చేశారని వెల్లడించిన సీఎం

### బ్లూ మీడియాకు చెందిన వ్యక్తులు తప్పుడు రాతలు రాశారంటూ మండిపడ్డ చంద్రబాబు

వరద సమయంలో విపత్తు నుండి చాలా తక్కువ సమయంలో బయటపడగలిగామని, సిఎం సహాయనిధికి రూ.400 కోట్లు రావడం ఒక చరిత్ర అని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.బుధవారం విజయవాడలో వరద బాధితులకు ఆర్థిక సాయం అందజేసేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిఎం చంద్రబాబు మాట్లాడుతూ %ొ% వరద సమయంలో అందరం కలిసి ఉద్యమ స్ఫూర్తితో ముందుకెళ్లామన్నారు. పెద్ద విపత్తు కలిగినప్పుడు అందరం ఒక్కటై పనిచేయగలిగామన్నారు. ఒకవైపు వర్షపు నీరు వస్తుంటే.. మిగతా..2లో

## ప్రజాస్వామ్యాన్ని గెలిపించండి



- జమ్ముకాశ్మీర్ ఓటర్లకు మోడి, రాహుల్ విజ్ఞప్తి
- జమ్మూ కాశ్మీర్లో దాదాపు పదేళ్ల తర్వాత అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి.

2లో

## మంచి ప్రభుత్వమా, ముంచేదా



2లో

### మాజీ సీఎం జగన్ పరిపాలనపై విసుగెత్తి కూటమి సర్కార్కు అధికారం కట్టబెడితే ఈ ప్రభుత్వం కూడా ప్రజల్లో విశ్వసనీయత కోల్పోతోందని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల విమర్శించారు.

### అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్నా ఇప్పటికీ సూపర్ సిక్స్ అమలు చేయలేదన్నారు.

అమరావతి: మాజీ సీఎం జగన్ పరిపాలనపై విసుగెత్తి కూటమి సర్కార్కు అధికారం కట్టబెడితే ఈ ప్రభుత్వం కూడా ప్రజల్లో విశ్వసనీయత కోల్పోతోందని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల విమర్శించారు. అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్నా ఇప్పటికీ సూపర్ సిక్స్ అమలు చేయలేదన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా 'తాలి బజావ్' కార్యక్రమాన్ని బుధవారం చేపట్టింది.ఇందులో షర్మిలతోసహా, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. హామీలు అమలు చేయని ప్రభుత్వం మంచి ప్రభుత్వమా ? ముంచే ప్రభుత్వమా ? అని షర్మిల ప్రశ్నించారు. కాంగ్రెస్ దృష్టిలో ఎన్డీయే ముంచే సర్కారేనని విమర్శలు గుప్పించారు. సూపర్ సిక్స్ హామీలు ఎప్పటి నుంచి అమలు చేస్తారో తెలపాలని.. అందుకు తగినట్లు త్వరగా శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## మూసీ నిర్వాసితులకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లు.. ఉత్తర్వులు జారీ

మూసీ నది అభివృద్ధి ప్రాజెక్టులో నిర్వాసితులకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలిచింది.

మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్ అభివృద్ధిలో భాగంగా నిర్వాసితులయ్యే కుటుంబాలకు 16 వేల డబుల్ బెడ్రూమ్ ఇళ్లు కేటాయిస్తూ ఈ బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

మూసీ నదిని ప్రక్షాళన చేసి.. దానిని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం ప్రయత్నిస్తున్న విషయం తెలిసిందే.



హైదరాబాద్: మూసీ నది అభివృద్ధి ప్రాజెక్టులో నిర్వాసితులకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలిచింది. మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్ అభివృద్ధిలో భాగంగా నిర్వాసితులయ్యే కుటుంబాలకు 16 వేల డబుల్ బెడ్రూమ్ ఇళ్లు మిగతా..2లో

## లిక్కర్ పాలసీ కేసు విచారణ వాయిదా



- కోర్టు విచారణకు హాజరైన కవిత
- సీబీఐ ఛార్జ్ షీట్ పై విచారణ జరిపిన రౌస్ అవెన్యూ కోర్టు
- వర్చువల్ గా కోర్టు విచారణకు హాజరైన కవిత
- తదుపరి విచారణ అక్టోబర్ 4వ తేదీకి వాయిదా

ఢిల్లీ లిక్కర్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఈరోజు కోర్టు విచారణకు హాజరయ్యారు. లిక్కర్ కేసులో సీబీఐ దాఖలు చేసిన ఛార్జ్ షీట్ పై ఈరోజు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు విచారణ జరిపింది. ఈ విచారణకు కవితతో పాటు ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియాతో పాటు ఇతర నిందితులు కూడా హాజరయ్యారు. కవిత వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వర్చువల్ గా విచారణకు హాజరయ్యారు. ప్రతివాదులకు సీబీఐ అందజేసిన ప్రతులు సరిగా లేవని విచారణ సందర్భంగా కోర్టుకు న్యాయవాదులు తెలిపారు. దీంతో, సరైన ప్రతులను ప్రతివాదులకు అందజేయాలని సీబీఐని కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను అక్టోబర్ 4వ తేదీకి వాయిదా వేసింది. మిగతా..2లో

## కక్ష్యలోకి 5 శాటిలైట్లను పంపిన చైనా రాకెట్

### కమర్షియల్ రాకెట్ లిజియన్–1ను ఇవాళ చైనా ప్రయోగించింది. ఆ రాకెట్ ద్వారా అయిదు ఉపగ్రహాలను తీసుకెళ్లారు.



బీజింగ్: కమర్షియల్ రాకెట్ లిజియన్–1ను ఇవాళ చైనా ప్రయోగించింది. ఆ రాకెట్ ద్వారా అయిదు ఉపగ్రహాలను తీసుకెళ్లారు. నిర్దేశిత కక్ష్యలో ఆ శాటిలైట్లను రిలీజ్ చేసినట్లు తెలుస్తోంది. లిజియన్–1 రాకెట్ను సీఏఎస్ స్పేస్ అభివృద్ధి చేసింది. ఇవాళ ఉదయం 7.33 నిమిషాలకు మిగతా..2లో

## నా కాలేజీలు కాంగ్రెస్ హయాంలో కట్టినవే




- తెలంగాణలో హైడ్రా కారణంగా ప్రజలు ఎవరూ ప్రశాంతంగా నిద్రపోవడం లేదన్నారు మాజీ మంత్రి మల్లారెడ్డి.
- కాంగ్రెస్ అంటేనే గ్రూపు రాజకీయాలు.

యాదాద్రి భువనగిరి: తెలంగాణలో హైడ్రా కారణంగా ప్రజలు ఎవరూ ప్రశాంతంగా నిద్రపోవడం లేదన్నారు మాజీ మంత్రి మల్లారెడ్డి. మిగతా..2లో

# నా కాలేజీలు కాంగ్రెస్ హయాంలో కట్టినవే



కాంగ్రెస్ అంటేనే గ్రూపు రాజకీయాలు. ఒక్కొక్కరూ ఒక్కో గ్రూపు తయారు చేశారని ఎద్దేవా చేశారు. అలాగే, ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి బుధవారం యాదగిరిగుట్ట వద్ద మీడియాతో మాట్లాడుతూ..'హైడ్రా ప్రజలను హైరానా చేస్తోంది. ప్రజల దృష్టిని మరల్చడానికే హైడ్రా పనిచేస్తోంది. ఇళ్లను కూలగొట్టి ప్రజలను రోడ్లపై పడేయాల్సిన అవసరం ఏం వచ్చింది?. యుద్ధం చేసినట్టుగా ఇళ్లను కూల్చివేస్తున్నారు. హైడ్రా కారణంగా ప్రజలు ఎవరూ ప్రశాంతంగా నిద్రపోవడం లేదు. అందరి ఇళ్లకు నోటీసులు ఇచ్చినట్టే నాకు కూడా నోటీసులు ఇచ్చారు. నేను కట్టిన కాలేజీలు అన్నీ కాంగ్రెస్ హయాంలో నిర్మించినవే.కేసీఆర్, కేటీఆర్‌ను తిట్టడమే హస్తం పార్టీ నేతలు పనిగా పెట్టుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి నేను సవాల్ చేస్తున్నా. కేసీఆర్ పాలనలో పండించిన పంట కంటే ఎక్కువ పంట పండిస్తే కాంగ్రెస్ వాళ్లు పాలాభిషేకం చేస్తా. రేవంత్ సర్కార్ పాలనలో రైతుభరోసా లేదు. రుణమాఫీ పూర్తిగా కాలేదు. మంత్రుల మధ్య కూడా సఖ్యత సరిగాలేదు. ఒక్కొక్కరూ ఒక్కో గ్రూపు తయారు చేశారు. కాంగ్రెస్ అంటేనే గ్రూపు రాజకీయాలు. కాంగ్రెస్ నేతలు ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి' అంటూ కామెంట్స్ చేశారు.

# లిక్కర్ పాలసీ కేసు విచారణ వాయిదా




లిక్కర్ కేసులో కవిత ప్రస్తుతం బెయిల్ పై ఉన్న సంగతి తెలిసిందే. ఆగస్ట్ 27వ తేదీన కవితకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది.ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో సీబీఐ దాఖలు చేసిన చార్జి షీట్‌పై విచారణను రౌస్ అవెన్యూ స్పెషల్ కోర్టు వచ్చే నెల 4కు వాయిదా వేసింది.రౌస్ అవెన్యూ స్పెషల్ కోర్టు జడ్జి కావేరి బవేజా సీబీఐ చార్జి షీట్‌పై విచారణ జరిపారు. విచారణకు ఎమ్మెల్సీ కవిత, ఆప్ సీనియర్ నేత మనీష్ సిసోడియా, ఇతర నిందితులు వర్చ్యువల్ గా హాజరయ్యారు. సీబీఐ వేసిన ఛార్జ్ షీట్‌లో డాక్యుమెంట్స్ సరిగా లేవని లాయర్లు కోర్టుకు తెలిపారు. తమకు పంపిన డాక్యుమెంట్స్‌లో పేజీలు బ్లాక్‌గా ఉన్నాయని కోర్టుకు నివేదించారు. దీంతో గత విచారణ సందర్భంగా సీబీఐ దాఖలు చేసిన ఛార్జ్ షీట్ లో ప్రతివాదులకు అందించిన కాపీలలో క్లారిటీగా లేని డాక్యుమెంట్లను మళ్ళీ అందజేయాలని ఆదేశిస్తూ విచారణను జడ్జి కావేరి బవేజా వచ్చే నెల 4కు వాయిదా వేశారు.

## కోర్టులు అప్రమత్తంగా ఉండాలి..

# జడ్జిలు అలాంటి వ్యాఖ్యలు చేయొద్దు

బుధవారం సీజేఐ ఇలా మాట్లాడారు. "భారత్‌లోని ఏ ప్రాంతాన్ని పాకిస్థాన్‌తో పోల్చడం సరికాదు. ఇది దేశ ప్రాదేశిక సమగ్రతకు విరుద్ధం. పైగా కోర్టులు అప్రమత్తంగా ఉండాలి. న్యాయమూర్తులు కేసుల విచారణ టైంలో ద్వేషపూరితంగా, కేవలం ఒక వర్గాన్ని ఉద్దేశించేలా పక్షపాత వ్యాఖ్యలు చేయొద్దు" అని సీజేఐ వ్యాఖ్యానించారు. ఓ భూవ్యవహారానికి సంబంధించిన కేసులో హైకోర్టు జడ్జి జస్టిస్ వేదవ్యాసాచార్ శ్రీషానంద విచారణ చేపట్టారు. ఆ ప్రాంతాన్ని పాకిస్థాన్‌తో పోలుస్తూ వివాదాస్పద వ్యాఖ్యలు చేయడమే కాక, ఓ మహిళా న్యాయవాది పైనా తీవ్ర అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యవహారమంతా సోషల్ మీడియాలో వైరల్ కావడంతో సుప్రీంకోర్టు దృష్టికి వెళ్లింది. దీంతో సుమోటోగా ఈ వ్యవహారాన్ని తీసుకున్న సీజేఐ బెంచ్.. వేదవ్యాసాచార్‌ను మందలించారు. ఆ టైంలోనే.. న్యాయమూర్తులు చేసే వ్యాఖ్యలపై స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేయాల్సిన అవసరాన్ని ఆ టైంలో సీజేఐ బెంచ్ వ్యాఖ్యానించింది కూడా. ఇక.. సదరు జడ్జి బహిరంగ క్షమాపణ చెప్పడంతో ఇవాళ సుమోటో ప్రొసీడింగ్స్‌ను విరమించుకుంది సీజేఐ ధర్మాసనం.

# కొనసాగుతున్న రెండో విడత పోలింగ్



ఈ ఎన్నికల పోలింగ్ ఉదయం 7.00 గంటలకు ప్రారంభమైంది. దీంతో పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు బారులు తీరారు. ఈ విడతలో రాష్ట్రంలో ఆరు జిల్లాలోని మొత్తం 26 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ ఎన్నికల్లో మొత్తం 239 మంది అభ్యర్థులు బరిలో దిగారు. వారిలో నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లా, ఆ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రవీంద్ర రైనాతోపాటు జమ్మూ కశ్మీర్ పీసీసీ అధ్యక్షుడు తారిఖ్ హమీద్ కర్రాలు సైతం ఉన్నారు.ఈ ఎన్నికల్లో దాదాపు 2.5 మిలియన్ల ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. రెండో విడత పోలింగ్‌లో భాగంగా మొత్తం 3,502 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇక అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు చేశారు. ఈ ఎన్నికల పోలింగ్ సాయంత్రం 6.00 గంటలకు ముగియనుంది. ఎన్నిక పోలింగ్ నేపథ్యంలో భారీగా బలగాలను మోహరించారు.మరోవైపు ఈ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీతో కాంగ్రెస్ పార్టీ జత కట్టింది. అలాగే బీజేపీ, పీపుల్స్ డెమోక్రటిక్ ఫ్రంట్ పార్టీలు మాత్రం వేర్వేరుగా పోటీ చేస్తున్నాయి. అన్ని అసెంబ్లీ స్థానాల్లో పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థులను నిలిపింది. నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ 20 మంది, బీజేపీ 17 మంది, కాంగ్రెస్ పార్టీ ఆరుగురిని బరిలో నిలిపింది. ఈ ఎన్నికల్లో 170 మంది స్వతంత్ర అభ్యర్థులు బరిలోకి దిగారు.మొత్తం 90 అసెంబ్లీ స్థానాలున్న జమ్మూ కశ్మీర్‌కు మూడు విడతల్లో పోలింగ్ నిర్వహిస్తున్నారు. సెప్టెంబర్ 18వ తేదీన తొలి విడత ఎన్నికల పోలింగ్ జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఎన్నికల్లో 61 శాతం పోలింగ్ నమోదయింది. మూడో విడత పోలింగ్ అక్టోబర్ 1వ తేదీన నిర్వహించనున్నారు. ఈ ఎన్నికల ఫలితాలు అక్టోబర్ 8వ తేదీన వెలువడనున్నాయి. దాదాపు 10 ఏళ్ల తర్వాత జమ్మూ కశ్మీర్ అసెంబ్లీకి ఎన్నికలు జరుగుతున్నాయి. అదీకూడా ఆర్టికల్ 370 రద్దు అనంతరం జరుగుతున్న తొలి ఎన్నికలు ఇవి. ఈ నేపథ్యంలో జమ్మూ కశ్మీర్ ఓటరు ఏ పార్టీకి పట్టం కడతాడనే విషయం తెలియాలంటే.. అక్టోబర్ 8వ తేదీ వరకు వేచి చూడక తప్పదు.

# మంచి ప్రభుత్వమా, ముంచేదా

## హామీల అమలు ఎక్కడా..



'టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి తమది మంచి ప్రభుత్వమని ఊరూరా ప్రచారం చేసుకుంటోంది. ఇప్పటికీ సూపర్ సిక్స్ హామీలు అమలు చేయలేదు. హామీలు అమలు చేయలేని ప్రభుత్వం మంచిదెలా అవుతుంది. సూపర్ సిక్స్‌లో భాగంగా 20 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చారు. అంటే ఏడాదికి 4 లక్షల ఉద్యోగాలన్నమాట. ఈ 100 రోజుల ప్రణాళికలో ఉద్యోగాల కల్పన మీద ప్రణాళికలు రచించలేదు. ప్రభుత్వంలో 3 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. వాటిని ఎలా నింపుతారో ప్రణాళికలు లేవు. రైతులకు సంబంధించి కొన్ని పథకాలను ఈ ఏడాది ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారు. రూ.20 వేలు ఇస్తామని చెప్పిన హామీ అటకెక్కించారనిపిస్తోంది. రాష్ట్రంలో ఇటీవల కురిసిన వర్షాలకు 7 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. కానీ కూటమి సర్కార్ కేవలం 2 లక్షల ఎకరాలే అని తేల్చింది. పరిహారంపై కోత పెట్టిన ప్రభుత్వాన్ని ముంచే ప్రభుత్వం అనారా ? రాష్ట్రంలో రైతుల కష్టాలు టీడీపీ కూటమికి కనిపించడం లేదా? వరదలో సర్వస్వం కోల్పోతే కేవలం 4 లక్షల మందికే పరిహారం ఇస్తారా? ప్రధాని మోదీకి కూడా రాష్ట్రమంటే తొలినుంచీ చిన్నచూపు ఉంది. వరదల్లో సర్వస్వం కోల్పోయిన వారిని ఆదుకునేందుకు నిధులు మంజూరు చేయలేదు.రాష్ట్రంపై మోదీకి ఉన్న ప్రేమ ఇదేనా. రాష్ట్రాన్ని మోసం చేసిన బీజేపీతో ఎందుకు జట్టుకట్టారో సీఎం చంద్రబాబు సమాధానం చెప్పాలి. తల్లికి వందనం పథకం ఇంకా అమలు లేదు. మహాశక్తి పథకం కింద ఇచ్చే రూ.1,500 ఎక్కడ? కోటి మంది మహిళలకు ఎప్పుడు పథకం వర్తింపజేస్తారు. మనది రాజధాని లేని రాష్ట్రమే కాదు...బడ్జెట్ లేని రాష్ట్రం కూడా. 100 రోజుల్లో బడ్జెట్ పెట్టే ధైర్యం లేదు. ఏ పథకానికి ఎంత బడ్జెట్ అవుతుందో చెప్పే వారు లేరు. కనీసం మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం అందించే ధైర్యం కూడా చేయడం లేదు. బాబు సర్కార్ మీదా జనాలు విశ్వసనీయత కోల్పోతున్నారు. మీది ప్రజాప్రభుత్వమైతే వెంటనే సూపర్ సిక్స్ అమలు చేయండి. బాధ్యతలను విజయాలుగా చెప్పుకోవడం మానండి. ప్రభుత్వం దగ్గర నిధులు లేవనకండి. ఎన్నికలకు ముందే రాష్ట్రానికి రూ.11 లక్షల కోట్లు అప్పులున్నాయని మీకు తెలియదా. మీరు మంచి చేస్తారని ఓటేశారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకండి" అని వైఎస్ షర్మిల కోరారు.

# రూ.400 కోట్లు.. నిజంగా చరిత్ర సృష్టించారు



మరోవైపు బుడమేరు నీరు పోటెత్తిందని, అధికార యంత్రాంగంతోపాటు తాను కూడా స్వయంగా బురదలో దిగానని చెప్పారు. తక్కువ సమయంలో విపత్తు నుంచి బయటపడగలిగామని, సిఎం సహాయనిధికి రూ.400 కోట్లు రావడం ఒక చరిత్ర అని చంద్రబాబు వెల్లడించారు.ఇటీవల ఆంధ్రప్రదేశ్‌ని అతలాకుతలం చేసిన వర్షాలు, వరదల కారణంగా లక్షల మంది నిరాశ్రయులయ్యారని, కానీ వారిని ఆదుకోవడానికి అందరం కలిసి ఉద్యమ స్ఫూర్తితో ముందడుగు వేశామని ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు అన్నారు.వరద బాధితుల సహాయార్థం ప్రజల నుంచి విరాళాలు కావాలని పిలుపునిస్తే.. ఏకంగా రూ.400 కోట్లు విరాళాలుగా సీఎం సహాయ నిధికి అదించారని, ఇది నిజంగా ఓ చరిత్ర అని ఆయన హర్షం వ్యక్తం చేశారు.వరద బాధితులకు ఆర్థిక సాయం అందజేసేందుకు గానూ విజయవాడ వేదికగా బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మీడియాతో మాట్లాడారు. "పెద్ద విపత్తు కలిగినప్పుడు అందరం ఒక్కటై పనిచేయగలిగాం. ఒకవైపు వర్షపు నీరు వస్తుంటే.. మరోవైపు బుడమేరు నీరు పోటెత్తింది. అధికార యంత్రాంగంతో పాటు నేను స్వయంగా బురదలో దిగాను. తక్కువ సమయంలో విపత్తు నుంచి బయటపడగలిగాం. సీఎం సహాయ నిధికి రూ.400 కోట్లు వచ్చాయి. ఇది నిజంగా ఓ అద్భుత చరిత్ర" అని చంద్రబాబు పేర్కొన్నారు. అనంతరం వరద నష్టంపై అంచనాలను త్వరితగతిన సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.'మూడు రోజులుగా మంచినీళ్లు లేవు.. పిల్లల కోసం మీరు నీళ్లు పంపించగలరా' అంటూ వరద బాధితులు అడిగితే ఓ సీఎంగా మంచినీళ్లు పంపించలేని పరిస్థితిని ఎదుర్కొన్నానంటూ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. విజయవాడలో వరద బాధితులకు ఆర్థిక సాయం అందజేసేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అధికార యంత్రాంగంతో పాటు తాను కూడా స్వయంగా వెళ్లి వరద బాధితులను కలిశానని చెప్పారు. బాధితులు పెద్ద కోరికలు అడగలేదని, తాగడానికి అది కూడా పిల్లల కోసం మంచినీళ్లు అడిగారని గుర్తుచేసుకున్నారు. వెంటనే అధికారులను పంపించి లక్షలాది వాటర్ బాటిళ్లను సేకరించి పంచామని చెప్పారు. మొత్తంగా కోటికి పైగా వాటర్ బాటిళ్లను పంచామని చెప్పారు.విజయవాడ వాసులు ఎదుర్కొన్న విపత్తును తన జీవితంలో ఇంతవరకూ చూడలేదని చంద్రబాబు చెప్పారు. ఓవైపు ఒకేచోట కుండపోతగా కురుస్తున్న వర్షం (క్లౌడ్ బరస్ట్), మరోవైపు బుడమేరుకు కనివినీ ఎరుగని వరద వచ్చిందని చెప్పారు. బుడమేరు గండ్లను పూర్చడానికి అధికార యంత్రాంగం పగలూరాత్రి కష్టపడిందన్నారు. రోజుల తరబడి వరదల్లోనే అధికారులు, మంత్రులతో పాటు తాను కూడా తిరిగానని చెప్పారు. బాధితులకు మనోధైర్యం ఇస్తూ ముందుకు సాగామన్నారు. రోజుల తరబడి తాను కలెక్టరేట్ లోనే ఉండి ఎప్పటికప్పుడు వరద సాయంపై పర్యవేక్షణ చేశానన్నారు. డ్రోన్లను, ఫైరింజన్లను, ప్రొక్లెయిన్లను ఉపయోగించి బాధితులను ఆదుకున్నామని చెప్పారు. వరద బాధితులకు సాయం అందించిన విషయంలో కొంతమంది బ్లూ మీడియాకు చెందిన వ్యక్తులు తప్పుడు రాతలు రాశారంటూ ఏపీ సీఎం చంద్రబాబు మండిపడ్డారు. విజయవాడలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూ..

## దాతలకు పాదాభివందనాలు..

సీఎం రిలీఫ్ ఫండ్ కు రికార్డు స్థాయిలో విరాళాలు వచ్చాయని ఏపీ సీఎం చంద్రబాబు చెప్పారు. తొలిసారిగా సీఎం రిలీఫ్ ఫండ్ కు 400 కోట్ల రూపాయలు విరాళం అందిందన్నారు. వరద బాధితుల పరిస్థితి చూసి స్పందించి విరాళం పంపిన దాతలను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని అన్నారు. దాతలకు పాదాభివందనం చేస్తున్నానని చెప్పారు. మానవతా దృక్పథంతో స్పందించారని చెబుతూ.. వీల్ చెయిర్ పై వచ్చి, అమెరికా నుంచి ఫోన్ చేసి ఇక్కడ ఉంటున్న వారిని స్వయంగా పంపించి చెక్కులు అందజేశారని తెలిపారు. స్కూలు పిల్లలు కూడా ఐదు, పది రూపాయలు, కిడ్డీ బ్యాంకులు పగలకొట్టి డబ్బులు తెచ్చిచ్చారని వివరించారు. వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు చెబుతున్నానని చంద్రబాబు పేర్కొన్నారు. సంఘటితంగా ముందుకు వస్తే విపత్తులను ఎదుర్కోవచ్చని చాటిచెప్పారని దాతలను కొనియాడారు.

**వరద బాధితులకు అందజేసినవి..**

**1. 14 కోట్ల వాటర్ బాటిళ్లు**

**37 లక్షల మిల్క్ బాటిళ్లు**

**47 లక్షల బిస్కెట్ ప్యాకెట్లు**

**5 లక్షల కోడి గుడ్లు**

**3.50 లక్షల క్యాండిల్స్**

**2.30 లక్షల మ్యాచ్ బాక్సులు**

**1.15 కోట్ల ఆహార ప్యాకెట్లు**

**5 వేల క్వింటాళ్ల కూరగాయలు**

**75 వేల ఇళ్లను, 35 వేల కిలోమీటర్ల మేర రోడ్లను ఫైర్ డిపార్ట్ మెంట్ సిబ్బంది క్లీన్ చేశారు.**

**20 వేల మెట్రిక్ టన్నుల చెత్తను శానిటేషన్ డిపార్ట్ మెంట్ సిబ్బంది తొలగించారు.**

# మూసీ నిర్వాసితులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు.. ఉత్తర్వులు జారీ



కేటాయిస్తూ ఈ బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.కాగా మూసీ నదిని ప్రక్షాళన చేసి.. దానిని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం ప్రయత్నిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా మూసీ పరిసరాల్లో నివసిస్తున్న కుటుంబాలను తరలించేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఈ క్రమంలో మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు అభివృద్ధిలో భాగంగా నిర్వాసితులయ్యే కుటుంబాలకు 16 వేల డబుల్ బెడ్ రూం గృహాలను ఇవ్వనుంది ప్రభుత్వం.మూసీలో మొత్తం 10,200 మందిని నిర్వాసితులుగా ప్రభుత్వం గుర్తించింది. రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మూడు జిల్లాల కలెక్టర్ల ఆధ్వర్యంలో అధికారుల బృందాలు రేపు ఇంటింటికి వెళ్లి అక్కడున్న ప్రజలకు ఎక్కడెక్కడ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయించారో తెలియజేయనున్నారు.మరోవైపు రివర్ బెడ్‌లో ఆక్రమణలో ఉన్న 1600 ఇళ్లను తొలగించి.. అక్కడ ఉన్న వారిని తరలించనుంది ప్రభుత్వం. మూసీ బఫర్ జోన్‌లో నివసించే వ్యక్తులు, నిర్మాణాలకు %=ఖీజుూూ==% చట్టం ప్రకారం పరిహారం చెల్లించనుంది. నిర్మాణ ఖర్చుతో పాటు, పట్టా ఉంటే భూమి విలువను పరిహారంగా చెల్లించనుంది. వీటితోపాటు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కూడా కేటాయించనుంది. హైదరాబాద్ లో ఆక్రమిత చెరువులు, నాలాలు, మూసీ ప్రాంతాల్లో నివసిస్తున్న అర్హులైన పేదలకు భరోసా కల్పించాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.అర్హులైన పేదలను రోడ్డున పడే పరిస్థితిని తీసుకురావద్దాన్నారు. వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని లేదంటే ఇతర ప్రత్యామ్నాయం చూపించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.హైదరాబాద్ లో ఆక్రమిత చెరువులు, నాలాలతోపాటు మూసీ పరివాహక ప్రాంతంలో నివసించే అర్హులైన పేదల వివరాలను సేకరించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అర్హులైన పేదలకు భరోసా కల్పించే విధంగా తప్పకుండా ప్రయత్నం చేయాలని అధికారులకు సూచించారు. అర్హులైన పేద కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉండకూడదని వారికి డబుల్ బెడ్రూం ఇండ్లను కేటాయించాలని లేదంటే ఇతర ప్రత్యామ్నాయం చూపించాలని ఆదేశాలు జారీ చేశారు.ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న చెరువులు, కుంటల పరిరక్షణను బాధ్యతగా చేపట్టాలని సీఎం అధికారులను సూచించారు. ప్రక్రుతి వైపరీత్యాలు సంభవించకుండా, భవిష్యత్తు అవసరాలను ద్రుష్టిలో ఉంచుకుని వాటిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇకపై చెరువులు, నాలాలు ఆక్రమణలకు గురికాకుండా పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేయాలని సీఎం ఆదేశించారు. దీనిలో భాగంగా నగరంలో ఉన్న అన్ని చెరువుల దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానం చేయాలని సీఎం చెప్పారు.అవటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న చెరువులు, కుంటలు, నాలాలు, ఎఫ్టీఎల్, బఫర్ జోన్లను గుర్తించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. హైదరాబాద్ నగరంలో అవుటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న ప్రతీ చెరువు నాలాల ఆక్రమణల వివరాలు సేకరించాలన్నారు. వీటికి సంబంధించిన పూర్తి స్థాయి నివేదికను తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. అదే సమయంలో నిజమైన, అర్హులైన పేదలకు ఎలాంటి నష్టం రాకుండా ప్రభుత్వం చేపట్టే చర్యలు ఉండాలని అప్రమత్తం చేశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.ఇక జూబ్లీహిల్స్ లో తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్ మెంట్, హైదరాబాద్ మెట్రో రైలుపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్, మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, సలహాదారు శ్రీనివాసరాజు, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# విశాఖను 5వ అతిపెద్ద ఆర్థిక నగరంగా మార్చడమే లక్ష్యం




ఈ వృద్ధి గణనీయమైన వ్యాపార అవకాశాలను సూచిస్తుందని అన్నారు. ప్రత్యేకించి విశాఖపట్నం ప్రాంతంలో పారిశ్రామిక క్లస్టర్‌లు, రాయ్‌పూర్, విశాఖపట్నం-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్లు, సెజ్ లు , ఐటి పార్కులు, పోర్ట్‌లు, లాజిస్టిక్స్ పార్కులు, టూరిజం ప్రాజెక్టులపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం పార్లమెంట్ ఎంపీ ఎం శ్రీ.భరత్, సీఐఐ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ వి.మురళి కృష్ణ , జి ఏం అర్ బిజినెస్ చైర్మన్ జి.బి.ఎస్.రాజు, సీఐఐ విశాఖపట్నం ఈ ఎస్ జి ప్యానెల్ కన్వీనర్ డా.ఈ.శంకర్ రావు, సీఐఐ విశాఖపట్నం చైర్మన్ గ్రంధి రాజేష్, వైస్ చైర్మన్ వి.అజయ్ కుమార్ పాల్గొన్నారు.విశాఖను 5వ అతిపెద్ద ఆర్థిక నగరంగా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, అభివృద్ధి ప్రణాళికలు, మౌలిక సదుపాయాలు, ఆర్థిక ప్రగతిపై దృష్టి సారిస్తున్నామని రాష్ట్ర ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.భోగాపురం విమానాశ్రయం కు సంబంధించి రోడ్డు కనెక్టివిటీ ను మరింత సులభతరం చేస్తామని ఆయన వెల్లడించారు. సీఐఐ నోవాటెల్ హోటల్ లో నిర్వహించిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సమ్మిట్‌లో మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగ హాజరై ప్రసంగించారు. విశాఖపట్నంను భారతదేశంలో 5వ అతిపెద్ద ఆర్థిక నగరంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వ ప్రణాళికలను ఆయన ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ొ% విశాఖపట్నం అభివృద్ధికి అనేక అవకాశాలు ఉన్నాయన్నారు. భోగాపురం విమానాశ్రయం, ఐటి ఫార్మా హబ్ అభివృద్ధితో పాటు మౌలిక సదుపాయాలు మెరుగు పరచడం ద్వారా నగరాన్ని గ్లోబల్ కేంద్రంగా తీర్చిదిద్దాలన్నారు. తాము ముఖ్యంగా డిస్ట్రిక్ట్‌ల అభివృద్ధిపై దృష్టి పెట్టామని, అనంతపురం వంటి నగరాలను మొబిలిటీ హబ్ గా అభివృద్ధి చేస్తున్నామన్నారు. కర్నూల్‌ను పునర్నిర్మాణం చేస్తున్నాం, 72 జిడబ్ల్యు పునరుత్పాదక శక్తిని ఆంధ్రప్రదేశ్‌లో 5 సంవత్సరాల్లో రూపొందించడానికి లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. విశాఖపట్నంలో 12 ఫ్లైఓవర్‌లను 3 పొడవైన ఎక్స్‌ప్రెస్‌వే లుగా మారుస్తున్నామని నారా లోకేష్ తెలిపారు.ఎంపీ శ్రీభరత్ మతుకుమిల్లి మాట్లాడుతూ. ప్రస్తుతం విశాఖపట్నం జీడీపీ పరంగా దేశంలో 10వ స్థానంలో ఉందన్నారు. విమానాశ్రయ రవాణాలో 27వ స్థానాన్ని కలిగి ఉందని తెలిపారు. జీఎంఆర్ సంస్థకు కృతజ్ఞతలు తెలుపుతూ విమానాశ్రయానికి సులభమైన రవాణా అవసరం ఉందన్నారు. అంతర్జాతీయ ఎయిర్ కార్గో సేవలను తిరిగి ప్రారంభించాలన్నారు. దీని పై మంత్రి నారా లోకేష్ స్పందిస్తూ.. 15 రోజుల్లో కార్గో సర్వీసెస్ ను విశాఖపట్నం నుండి ప్రారంభిస్తామని తెలిపారు.పోర్ట్ లాజిస్టిక్స్ బహుళ రహదారుల నిర్మాణంపై ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటున్నట్టు ఆయన పేర్కొన్నారు. విశాఖపట్నం అభివృద్ధిలో సక్రమమైన ప్రణాళికలతో ముందుకు వెళ్ళాలని తాము కట్టుబడి ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. విశాఖపట్నం అభివృద్ధి ప్రణాళికలు, మౌలిక సదుపాయాలు, ఆర్థిక ప్రగతి ప్రతిష్ఠను పెంచే అంశాలపై కేంద్రీకృతమైన దృష్టితో, విశాఖపట్నం భారతదేశంలో ప్రధాన ఆర్థిక కేంద్రంగా అవతరించడానికి సిద్ధంగా ఉందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, సిఐఐ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆనాటి మాటలు గుర్తుచేసిన పవన్ కల్యాణ్



అలా ప్రజలు బ్రహ్మరథం పట్టడంతో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టింది. అధికారం చేపట్టిన 100 రోజుల్లోనే ప్రధాన సమస్యలను పరిష్కరిస్తూ వస్తున్నారు. ఈ మేరకు సోషల్ మీడియా ఎక్స్‌లో పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు. ఆనాటి రోజులను గుర్తుచేసుకున్నారు.

నీళ్లు లేవు..

'రాష్ట్రంలో పర్యటించే సమయంలో కొందరు నీళ్లు లేవని గుర్తుచేశారు. ఆ మాటలు నన్ను భావోద్వేగానికి గురిచేశాయి. ఆ మాట విని చాలా బాధ పడ్డాను. ప్రజల ప్రాథమిక అవసరాలు కూడా తీర్చడం లేదని మదనపడ్డా. ఆ సమయంలో డిసైడ్ అయ్యా. ప్రజల కష్టాలను తెలుసుకునేందుకు రాష్ట్రవ్యాప్తంగా పర్యటించా. ప్రజలు మమ్మల్ని నమ్మి అధికారం కట్టబెట్టారు. జనం కష్టాలను తీర్చేందుకు చక్కని అవకాశం కలిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మార్గదర్శనంలో పనిచేసే అవకాశం లభించింది. అధికారం చేపట్టిన తొలి రోజు నుంచి ప్రజల సమస్యల పరిష్కారం లక్ష్యంగా పనిచేస్తున్నాం. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు అవుతుంది. 100 రోజుల్లో ప్రజల సమస్యలను తీర్చేందుకు ప్రాధాన్యం ఇచ్చాం అని' ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

## ఇంటింటికీ తాగునీరు

'ఎన్డీఏ పాలనలో భాగంగా జల్ జీవన్ మిషన్ అందుబాటులోకి వచ్చింది. మిషన్ ద్వారా ఇంటింటికీ మంచి నీరు సరఫరా అవుతోంది. దీంతో మంచినీటి కోసం అల్లాడే పరిస్థితులు లేవు. గత ప్రభుత్వం ఏ అంశాన్ని పట్టించుకోలేదు. కనీస అవసరాలను లెక్క చేయలేదు. అందుకే ప్రజలు విసుగెత్తి పోయారు. మాకు పట్టం కట్టారు. ప్రజల అభీష్టం మేరకు పాలన అందజేస్తున్నాం. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తాం. ప్రజల జీవన ప్రమాణ స్థాయి పెంచేందుకు కృషి చేస్తాం అని' పవన్ కల్యాణ్ తెలిపారు.

# ప్రజాస్వామ్యాన్ని గెలిపించండి



న్యూఢిల్లీ : జమ్మూ కాశ్మీర్‌లో దాదాపు పదేళ్ల తర్వాత అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. బుధవారం రెండో దశ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఈ ఎన్నికలు బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు కీలకంగా మారిన నేపథ్యంలో ఇరు పార్టీలు 'ఎక్స్' వేదికగా చేసిన ట్వీట్స్‌లో తమ పార్టీలను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా 'ఓటర్లందరూ తమ ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించాలని' ప్రధాని మోడీ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.కాగా, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ కూడా ఎక్స్‌లో ట్వీట్ చేశారు. 'జమ్మూ కాశ్మీర్‌లోని నా సోదర సోదరీమణులరా ఈరోజు రెండో దశ పోలింగ్ జరగనుంది. మీ హక్కులు, శ్రేయస్సు కోసం పెద్ద సంఖ్యలో తరలివచ్చి 'ఇండియా'కు ఓటు వేయండి. ప్రత్యేక హోదాను తొలగించి బిజెపి ప్రభుత్వం మిమ్మల్ని అవమానించింది. మీ రాజ్యాంగ హక్కులతో ఆడుకుంది. మీరు 'ఇండియా బ్లాక్‌కి ఓటు వేస్తే.. బిజెపి సృష్టించిన అన్యాయపు వలయాన్ని విచ్ఛిన్నం చేస్తుంది. జమ్మూకాశ్మీర్‌ను సుసంపన్నమైన మార్గంలో తీసుకొస్తుంది' అని రాహుల్ తన ఎక్స్ పోస్టులో ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.ఈ ఎన్నికల్లో ప్రజల భాగస్వామ్యం జమ్మూ కాశ్మీర్‌కు బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తుందని బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

## వంద రోజులు పూర్తి చేసుకున్న ప్రభుత్వం మంచి ప్రభుత్వం



**అల్లవరం సెప్టెంబర్ 25 (అఖండభూమి):** అమలాపురం నియోజకవర్గం.అల్లవరం మండలంగు ఒడెపూడి గ్రామ పంచాయతీ వద్ద జరిగిన తెలుగుదేశం ప్రభుత్వం 100 రోజులు పూర్తి అయిన సంద ర్భంగా చేసిన అభివృద్ధి పనుల ను వివరించిన అమలాపురం శాసనసభ్యులు.అయితా బత్తు ల ఆనందరావు ప్రతి వంద రోజులకు ఇలాంటి కార్యక్రమా లు నిర్వహించడం జరుగుతుం దని ప్రజల చేత శభాష్ అనిపిం చుకుంటామని తెలిపారు. పేదలకు త్వరలో మూడు సెంట్లు భూమి ఇస్తామని దీపావళి సందర్భంగా ఉచిత గ్యాస్ అందిస్తామని అతి త్వరలో మహిళలకు ఉచిత బస్సులు కూడా ఏర్పాటు చేస్తామని అందుకు రాష్ట్రంలో 1500 బస్సులను కొనుగోలు చేయడానికి చంద్రబాబు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు కార్యక్రమంలో గుండెపూడి గ్రామ సర్పంచ్ గుంటూరు కృష్ణంరాజు, ఎంపిటిసి మాకే కృష్ణమూర్తి, తెలుగుదేశం మండల ప్రెసిడెం ట్ దెందుకూరు సత్తిబాబు రాజు, వైస్ సర్పంచ్ పోతుల రఘు,టిడిపి నాయకులు గుంటూరు బాల వెంకటరాజు, పెనుమత్స గాంధీరాజు,టిడిపి నాయకులు పోతుల సుభాష్ చంద్రబోస్,మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు,మాజీ సర్పంచ్ పోతుల నాగలక్ష్మి అప్పారావు, ఎంపీడీవో బి.కృష్ణమోహన్, నియోజకవర్గం స్పెషల్ ఆఫీసర్ మధుసూదన్ రావు,పంచాయ తీ సెక్రెటరీ పిల్లి శ్రీనివాస్,సచి వాలయం సెక్రటరీ బండారు మృదుల,పంచాయతీ సిబ్బంది జనసేన నాయకులుమహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### మాటిచ్చారు రోడ్డు నిర్మించారు

## ఐటీడీఏ పీవోకు కృతజ్ఞతలు

సర్పంచ్ "సాగిన ముత్యాలమ్మ", "సాగిన సంజీవ్"



**కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి) సెప్టెంబర్ 25:** తుఫాను కారణంగా కురిసిన వర్షాలకు జీకే వీధి మండలం గరికి బంధ గ్రామం నుండి కొయ్యూరు మండలం గరి మండ వరకు రహదారి అద్వాన స్థితిలో ఉండడంతో మీకోసం కార్యక్రమంలో అర్జీ పెట్టుకోవడంతో వర్షాలు తగ్గిన వెంటనే రోడ్డు నిర్మిస్తామని ఐటిడీఏపీఓ అభిషేక్ ఇచ్చిన హామీ మేరకు రోడ్డు పనులు పూర్తి చేయించారని బూధ రాళ్ల సర్పంచ్ సాగిన ముత్యాలమ్మ వార్డు మెంబర్ సాగిన సంజీవ్ తెలిపారు. గరిక బంధ నుండి గరి మండ వరకు రెండు కిలోమీటర్ల రహదారి తుఫాను కారణంగా కురిసిన భారీ వర్షాలకు రహదారి బురదమయింగా మారి నడిచేందుకు కూడా అవకాశం లేకపోవడంతో అనేక ఇబ్బందులకు గురయ్యావరని అన్నారు. దీంతో మీకోసం లో అర్జీ పెట్టుకోవడంతో వర్షాలు తగ్గిన వెంటనే రోడ్డు పనులు పూర్తి చే%ా

## కొమ్మిక, కన్నంపేట రైతు సేవా కేంద్రాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం

మండల వ్యవసాయ అధికారిని" డి ఉమాదేవి"



**కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి) సెప్టెంబర్ 25:** వ్యవసాయ రైతులందరూ తమ సాగు చేసే పంటల్లో వ్యవసాయ అధికారులు సూచనలు సలహాలు తీసుకొని అధిక దిగుబడి సాధించాలని మండల వ్యవసాయ అధికారిని డి ఉమాదేవి తెలిపారు బుధవారం మండలంలో కొమ్మిక, కన్నంపేట రైతు సేవా కేంద్రాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వ్యవసాయ అధికారిని డి ఉమాదేవి రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో వరి పొలాలను పరిశీలించి అగ్గి తెగులు ఆకు ముడత తెగులు వ్యాపించాయని వీటికి 0. ఆరు గ్రాముల ట్రై సైక్లోజన్ మందును పిచికారి చేసి తగు నివారణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు అలాగే ఆ ప్రాంత రైతులు అందరూ జీవితాలు సంబంధించి మందులను ప్రభుత్వమే అందించి జీడిపిక్కల కోసం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా రైతులు వ్యవసాయ అధికారికి తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వెటర్నరీ డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ పశువులకు సంబంధించిన వ్యాధుల గురించి రైతులకు వివరించారు ఫిషరీష్ అసిస్టెంట్ కుమారి రైతులకు సంబంధించిన వివిధ పథకాల గురించి వివరించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎంపీటీసీ రైతు సమన్ సేవా కేంద్ర సిబ్బంది విహెచ్ఈఎల్ సుబ్బారావు పెంటన్న తదితరులు పాల్గొన్నారు

## ఎస్సైను సన్మానించిన నాయకులు



**పుల్లల చెరువు సెప్టెంబర్ 25 (అఖండభూమి):** పుల్లలచెరువు మండలానికి వచ్చిన ఎస్సై సంపత్ కుమార్ నీ బుధవారం పుల్లల చెరువు టీడీపీ మండల కన్వీనర్ పయ్యావుల ప్రసాద్,నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు.మండలంలో శాంతి భద్రతలను పరిరక్షించాలని, అసాంఘిక కార్యకలాపాలు, పేకాట, జూదాలు జగకుండ చూడాలని పయ్యావుల ప్రసాద్ ఎస్సైనీ కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు హనుమంత్, మాజీ సర్పంచ్ వేముల కిష్టయ్య,కాయాకోకుల యల్లయ్య, పగిపాటి వెంకటేశ్వర్లు, పగడాల వీరంజీ పాల్గొన్నారు.

## దళిత సంఘాల కన్నెర్ర అంబేద్కర్ విగ్రహంవద్దనిరసన తెలిపిన దళితసంఘాలనేతలు



**వేపాడ సెప్టెంబర్ 25 (అఖండభూమి):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఫ్లెక్సీని చించేసిన ఉండి నియోజకవర్గం ఎమ్మెల్యే రఘు రామకృష్ణ రాజును సస్పెండ్ చేసి , దళిత డాక్టర్ ఉమా మహేశ్వరరావుపై దాడికి తలపడిన జనసేన ఎమ్మెల్యే పంతం నానాజీపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును నమోదు చేయాలనీ కోరుతూ మండలంలోని పలు దళిత సంఘాల నేతలు స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం నిరసన వ్యక్తం చేశారు. మండల మాల మహానాడు, ఏపీ దళిత కూలీ రైతు సంఘం నాయకులు సంయుక్తంగా నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో దేబార్కి కిరణ్, దేబార్కి రవి, చెలికాని బంగారయ్య, ఎద్దు ప్రసాద్, పుచ్చ సుధాకర్, దొండపర్తి అప్పారావు, కడారి అప్పారావు, గాడి సాయి కుమార్ తదితరులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితుల పట్ల అమానుషంగా ప్రవర్తించడమే కాకుండా అంబేద్కర్ ఫ్లెక్సిని చించేయడం నేరంగా పరిగణిస్తూ వారిద్దరినీ అరెస్టు చేయాలనీ డిమాండ్ చేశారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత వందరోజుల పాలనలో దళితులపై దాడులు బాగా పెరిగిపోయాయని దళిత నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. వారిద్దరిపై తగు చర్యలు తీసుకోవాలని లేకుంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

## సోంపురం హైస్కూల్లో చెకుముకి పోటీ పరీక్ష

### 50 మంది విద్యార్థుల హాజరు



**వేపాడ సెప్టెంబర్ 25 (అఖండభూమి):** మండలంలోని సోంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఎం శ్రీనివాసరావు, గౌరీ సారథ్యంలో చెకుముకి పోటీ పరీక్ష బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి పి ఏ రాజు నిర్వహించారు . ఈ పరీక్షకు 50 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ పోటీ పరీక్షను రాస్తున్న విద్యార్థులను ఉద్దేశిస్తూ ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ 10/-రూ పరీక్ష రుశుము తో మాత్రమే జరిగిందని అలాగే ఈ పరీక్షల్లో మొదటి మూడు స్థానాలు గెలుపొందిన వారు మండల స్థాయి పరీక్షకు అర్హత సాధిస్తారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్నారు.

## ప్రమాద బాధితులకు వైసీపీ ఎల్లవేళలా అండగా ఉంటుంది

### జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు



**వేపాడ, సెప్టెంబర్ 25 (అఖండభూమి):** ప్రమాద బాధితులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలు వారి వెన్నంటి అండగా ఉంటుందని విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు(చిన్న శ్రీను )అన్నారు. మండలంలోని సోంపురం గ్రామానికి చెందిన జాగరపు ప్రకాష్ పరవాడ ఫార్మసిటీ కంపెనీలో ఉద్యోగం చేయగా,ఈ మధ్యకాలంలో ఆ ఫార్మసిటీ కంపెనీలో జరిగిన అగ్నిప్రమాదంలో ప్రకాష్ తీవ్రంగా గాయాలపాలవ్వగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి రూ.1లక్ష రూపాయల చెక్కును గ్రామ సర్పంచ్ మురిపిండి గంగరాజు స్వగృహం వద్ద బుధవారం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు,మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావుల చేతుల మీదుగా ప్రమాద బాధితుడికి అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ మాట్లాడుతూ ప్రమాదాలకు గురైన వారు ఏ పార్టీ వారైనా పార్టీలకతీతంగా వారికి సహాయపడతామన్నారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా సేవా కార్యక్రమాలు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ వేచలపు వెంకట చిన రామునాయుడు,ఎంపీపీ సత్యవంతుడు,జడ్పిటిసి సభ్యులు ఎస్.అప్పారావు, వైస్ ఎంపీపీ అడపా ఈశ్వరరావు,మండల పార్టీ అధ్యక్షుడు జగ్గు బాబు,మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు నిరుజోగి వెంకటరావు,మూకల కస్తూరి, ఎంపీటీసీ సభ్యులు ఆకుల సత్యనారాయణ,తొండవరపు వెంకటరమణ,రాయవరపు రాజీవ్,మండల యువజన విభాగం అధ్యక్షుడు ఉగ్గిన శ్రీనివాసరావు,జేసీఎస్ కన్వీనర్ బోజంకి శ్రీను, సర్పంచులు గొంప వేమన రాము,కోలా సతీష్,వడ్లమాని శర్మ,నాయకులు గండి శ్రీరామ్మూర్తి,జనపరెడ్డి హరిబాబు,దుల్ల సన్యాసిరావు,దండుపాటి సత్తిబాబు,గంగు నాయుడు,చింతల గోవిందా, తొండవరపు అప్పలరాజు,వైస్ సర్పంచ్ గేదెల సత్య రావు, ఆకలి అప్పల రమణ, పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం సచివాలయ ఉద్యోగస్తులపై కక్ష సాధింపు

### కొయ్యూరు ఎంపీపీ "బడుగు రమేష్ బాబు "



**సెప్టెంబర్ 25 (అఖండభూమి):** వైయస్ఆర్సీపీ పార్టీ అధినేత రాష్ట్ర మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి మానస పుత్రిక అయిన సచివాలయ వ్యవస్థపై ప్రస్తుత కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని ఎంపీపీ బడుగు రమేష్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక విలేకరులకు పత్రికా ప్రకటన విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తెలుగుదేశం పార్టీ అధినేత నారాచంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా చేసిన 14 సంవత్సరాల లో ఒక ఉపాధ్యాయ పోస్టులు తప్పా మరి ఏ ఇతర శాఖలకు చెందిన ఉద్యోగాలను భర్తీ చేయలేదని, కానీ ఇందుకు భిన్నంగా జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక అన్ని శాఖలకు ప్రాధాన్యత కల్పిస్తూ సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేయడంతో అన్ని రకాల విద్యాభ్యాసం చేసిన వారికి ఉద్యోగ అవకాశాలు లభించాయన్నారు చంద్రబాబునాయుడు 14 సంవత్సరాల లో కనీసం 50వేల ఉద్యోగాలు కూడా భర్తీ చేయలేకపోతే, జగన్మోహన్ రెడ్డి కేవలం తనకు వచ్చిన ఒకే ఒక అవకాశం లో ఐదు సంవత్సరాలలో సుమారు ఒక లక్ష 30 వేల సచివాలయ పోస్టులు భర్తీ చేసి, నిరుద్యోగులకు వరంగా మారారన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉండగా వాలంటీర్లతో ఇంటింటికి స్టికర్లు అంటిస్తే అది పెద్ద ఘోరంగా అభివర్ణించి, కోర్టులను ఆశ్రయించిన అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత సీఎం చంద్రబాబునాయుడు , ఇప్పుడు ఏకంగా సచివాలయ ఉద్యోగులచే ఇంటింటికి స్టిక్కర్లు అంటింపజేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. తమను కూటమి ప్రభుత్వం ప్రమోషన్లతో ఉన్నత స్థానాన్ని అందిస్తుందని భావిస్తే, స్టిక్కర్లు అంటింప చేస్తుందని సచివాలయ ఉద్యోగులు ఆవేదన చెందుతున్నారని, ఈ ఆవేదన ఏదో రోజు ఉద్యమం రూపంలో బయటపడుతుందని ఆయన హెచ్చరించారు. సచివాలయ ఉద్యోగులు మొత్తం జగన్మోహన్ రెడ్డి వైపే ఉంటారన్న ఒకే ఒక్క ఆకసుతో కూటమి ప్రభుత్వం వారిపై కక్ష సాధింపులకు పాల్పడుతోందని ఎంపీపీ రమేష్ అభిప్రాయపడ్డారు. కూటమి ప్రభుత్వం కక్ష సాధింపులను పక్కన పెట్టి, సచివాలయ ఉద్యోగులను ఉద్యోగులుగా గుర్తించాలని, వారి ఆత్మగౌరవాన్ని కాపాడాలని ఎంపీపీ రమేష్ కోరారు. లేదంటే కూటమి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దీక్షకు మద్దతుగా దీక్ష



**పత్తికొండ సెప్టెంబర్ 25 (అఖండ భూమి):** నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండలో పూజలు నిర్వహించిన జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు చిప్పగిరి రాజశేఖర్ బుధవారం ఉదయం 9 గంటలకు పత్తికొండలో వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు, జనసేన పార్టీ అధ్యక్షులు రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ చేపట్టిన, దీక్షకు మద్దతుగా, పత్తికొండ నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ చిప్పగిరి రాజశేఖర్ దీక్షకు మద్దతు పలికారు. బుధవారం వెంకటేశ్వర స్వామి టెంపుల్ నందు అభిషేకం పూజ కార్యక్రమాలు నిర్వహించారు.జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త చిప్పగిరి రాజశేఖర్ మాట్లాడుతూ, కలియుగ దైవం తిరుపతి తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి వారి లడ్డు అపవిత్రం అయినందున, హిందువుల యొక్క మనోభావాలను ఆటంకం కలిగి నందున ,ఘటనను నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్ష కు మద్దతుగా పత్తికొండ నియోజకవర్గంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నందు వెంకటేశ్వర స్వామికి అభిషేకం పూజలు నిర్వహించడం జరిగింది, వెంకటేశ్వర స్వామి ప్రసాదం ఒక హిందువులే కాదు ముస్లింలు క్రిస్టియన్స్ ప్రతి ఒక్కరు ప్రసాదమును స్వీకరిస్తారు, ఇలాంటి ప్రసాదంలో జంతువుల యొక్క కొవ్వును ప్రసాదంలో కలిపారని తెలిసిన వెంటనే ప్రతి ఒక్కరికి మనోభావాలు దెబ్బతిన్నాయి, అయినా గాని గత పాలకులకు ఎలాంటి చిత్తశుద్ధి అనేది వారిలో కనిపించడం లేదు తప్పు చేసి కూడా మేము తప్పు చేయలేదని ముందుగా వాదించడం సిగ్గుచేటు అన్నారు. ఏది ఏమైనప్పటికీ తప్పు చేసిన వారికి శిక్ష అనుభ వించాల్సిందని అన్నారు. అలాగే గత ప్రభుత్వంలో అనేక దేవాలయాల్లో రథములు విగ్రహాలు కూడా ధ్వంశం చేశారు. జగన్మోహన్ రెడ్డికి ఏమాత్రం చిత్తశుద్ధిలేని వ్యక్తి ఇప్పటికి కూడా వారి నాయకులు చేత మొండిగా వాదించడం తగదన్నారు, చేసిన తప్పులు ఒప్పుకొని మానవత్వం కలిగిన వ్యక్తిగా సమాజంలో నడుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ నాయకులు చిప్పగిరి సౌజన్య మరియు ఇస్మాయిల్, వీరేష్, అనిల్, విజయ్ కుమార్,రాజు, కార్తీక్,రమణ, సుధాకర్, రవి రాముడు, వెంకటేష్, హరికృష్ణ మరియు కార్యకర్తలు ఈ దీక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు

## స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలి









### అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనకు అభిప్రాయాలు తెలియజేయండి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, సెప్టెంబరు, 25 (అఖండ భూమి):** స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలని, తద్వారా గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకునే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.బుధవారం కల్లూరు మండలం చెట్లమల్లాపురం గ్రామంలోని స్వచ్ఛతా హి సేవ, ఇది మంచి ప్రభుత్వం, స్వర్ణాంధ్రప 2047 కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన గ్రామ సభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా గ్రామాలన్నింటిని పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామాల్లో వ్యక్తిగతంగా పరిశుభ్రంగా ఉంచేందుకు ఒక నిర్దిష్టమైన స్థలాన్ని ఏర్పాటు చేసుకొని అక్కడే చెత్త వేసేలా చూడాలన్నారు. నిరుపయోగంగా ఉన్న చెత్తను క్లాప్ మిత్రల ద్వారా షెడ్ కు తరలించి రీసైక్లింగ్ చేయడం జరుగుతుందన్నారు.ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రభుత్వం 100 రోజుల్లో సాధించిన విజయాలను వివరిస్తూ కరపతం అందరికీ అందజేయడంతో పాటు స్టిక్కర్స్ ను ఇంటింటికీ అతికించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఉన్న పెన్షన్ దారులందరికీ ప్రతి నెల 1వ తేదిన పెన్షన్ అందజేయడం జరిగిందని, పెన్షన్ పంపిణీలో రాష్ట్రంలోనే జిల్లా మొదటి స్థానంలో నిలవడం జరిగిందన్నారు.స్వర్ణాంధ్రప2047 కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యాన్ని కలెక్టర్ వివరిస్తూ, భారత దేశానికి 1947వ సంవత్సరంలో స్వాతంత్రం రావడం జరిగిందని, 2047 నాటికి స్వాతంత్రం వచ్చి 100 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా, అప్పటికి మన గ్రామానికి/మండలానికి/జిల్లా అభివృద్ధి సమగ్రంగా సాధించేందుకు అవసరమైన ప్రణాళికను రూపొందించుకుంటున్నాన్నారు.. సమగ్రమైన అభివృద్ధి ప్రణాళికలను అమలు చేయడం ద్వారా 2047 నాటికి ప్రపంచ స్థాయిలో పోటీ తట్టుకునే విధంగా గ్లోబల్ సిటిజన్స్ గా మారే అవకాశం ఉందన్నారు.. స్వర్ణాంధ్రప2047 విజన్ ప్లాన్ కు సంబంధించి ఫీడ్ బ్యాక్ ఫార్మ్ ఇవ్వడం జరిగిందని, అందులో ఉన్న క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేస్తే, 11 ప్రశ్నలు వస్తాయని, వాటి మీద తమ అభిప్రాయాలను తెలియజేయాలని కలెక్టర్ సూచించారు..తద్వారా రాష్ట్రం, గ్రామం, జిల్లా అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలను తయారు చేసుకొని, వాటిని అమలు చేయడం జరుగుతుందన్నారు.. అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం చాలా అవసరమని ప్రభుత్వం భావిస్తోందని అందుకనుగుణంగా ప్రజలు ఈ కార్యక్రమంలో భాగస్వాములై అభిప్రాయాలు తెలియజేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అంతకుముందు "స్వచ్ఛతా హి సేవ" కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రతపై గ్రామస్తులతో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం గ్రామంలోని 9 మంది షెడ్ మిత్రా, క్లాప్ మిత్రాలకు జిల్లా కలెక్టర్ ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, గ్రామ సర్పంచ్ భూపాల్ రెడ్డి, ఎంపిపి శారద, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, డిపిఓ నాగరాజు నాయుడు తదితరులు పాల్గొన్నారు.



### ఎస్సై గా ఎస్.షణ్ముఖరావు

## బాధ్యతలు స్వీకరణ

**జి మాడుగుల సెప్టెంబర్ 25, అఖండ భూమి:** జి మాడుగుల మండల పోలీస్ స్టేషన్ హౌస్ అధికారిగా షణ్ముఖ రావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ ఎస్సై గా పనిచేసిన శ్రీనివాస్ అనకాపల్లి జిల్లా బుచ్చయ్య పేట బదిలీ కావడంతో ఆయన స్థానంలో షణ్ముఖరావు విజయనగరం జిల్లా కురుపాం పోలీస్ స్టేషన్ నుండి సాదరణ బదిలీపై వచ్చారు. ఇక్కడ అన్ని రాజకీయ పార్టీలను,ప్రజలు ను సమన్వయపరచుకొని మండలం లో ఎలాంటి శాంతి భద్రతలు తలెత్తకుండా చూసుకుంటానని అన్నారు. మండలంలో నెలకొని ఉన్న సమస్యలను ప్రజలు తన దృష్టికి తీసుకు వస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు.

## రఘురామ కృష్ణరాజు బహిరంగంగా అంబేద్కర్ కు క్షమాపణ చెప్పాలి



**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 25, అఖండ భూమి:** పిఠాపురం నియోజకవర్గం పిఠాపురం టౌన్ దళిత నాయకులు వ(జపు బాబి. ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాళ్లు మొక్కి క్షమాపణ చెప్పి తన పదవికి రాజీనామా చేయాలని పిఠాపురం దళిత నాయకులు వ(జపు బాబి డిమాండ్ చేశారు బుధవారం ఆయన మాట్లాడుతూ రఘురామకృష్ణరాజు ఒక ప్రజా రఘురామకృష్ణరాజు ఒక ప్రజాప్రతినిధిగా ్ల సమాజంలో ఉండటం ఎంత మాత్రమూ శ్రేయస్కారం కాదన్నారు ఎందుకంటే ఆయన ప్రజాప్రతినిధి కావటానికి భారత రాజ్యాంగం ద్వారానే్ల ఆయన ఉన్న విషయం ఆయన మర్చిపోయినట్టు ఉన్నారు దళిత దైవం అంబేద్కర్ ఫ్లెక్సీని అక్కడనుండి తొలగించడం అనేటువంటివి చాలా వంచనకరమని అక్కడ ఏదైనా పొరపాటు జరిగి ఉంటే దానికి ఒక చట్టం ఉంటుందని దాని ప్రకారం తొలగించాలన్నారు ్ల తక్షణమే ఆయనను సస్పెండ్ చేసి ఎస్సి ఎస్ టి కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

## ఉమా ఎడ్యుకేషనల్ టెక్నికల్ సొసైటీ సంస్థ ద్వారా నిర్వహించిన మల్టీ డిజబులిటీ ప్రాజెక్ట్



**యానాం సెప్టెంబర్ 25 (అఖండభూమి):** యానం ఉమా ఎడ్యుకేషనల్ మరియు టెక్నికల్ సొసైటీ సంస్థ ద్వారా నిర్వహించిన మల్టీ డిజబులిటీ ప్రాజెక్ట్ లో భాగంగా ఆశ- అంగన్వాడి సిబ్బందికి మల్టీ డిజబులిటీ వ్యక్తులను ఏవిధంగా గుర్తించాలనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ప్రోగ్రాం నందు మల్టీ డిజబుల్ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ నాయుడు మాట్లాడుతూ ఈ-ప్రాజెక్ట్ నందు బహుళ వైకల్య వ్యక్తులను గుర్తించి వారికి ఉచితముగా ఇంటి వద్దే ఫీషియోథెరపి-న్యూట్రీ షన్ ఫుడ్-ఒకేషనల్ ఆక్టివిటీస్ వారికి అందించడం జరుగుతుందని కావున ఎక్కడైనా ఇలాంటి పిల్లలు ఉంటే సమాచారం అదించాలని చెప్పారు. వికాలత్వం రకాలు కారణాలు చట్టాలు గురించి వారికి వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ ఫ్యాకల్టీ రంజీ అంబేద్కర్,స్వాతి, ఫిజియోథెరపిస్టు సంపత్,గీత,విజయ దుర్గ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ సీనియర్ అసిస్టెంట్ కు కన్నీటి వీడ్కోలు

### నివాళి అర్పించిన పలువురు రాజకీయనాయకులు




**జి మాడుగుల సెప్టెంబర్ 25, అఖండ భూమి:** మండలంలోని వంతలా గ్రామ నివాసి జవ్వది వెంకట సత్యనారాయణ( చిన్ని) మృతికి పలువురు కన్నీటి వీడ్కోలు తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతూ వైజాగ్ లో ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారు జామున మృతి చెందిన చిన్ని మృత దేహానికి మండలంలోని వివిధ పర్తిలరాజకీయ నాయకులు పూలమాల వేసి నివాళి అర్పించారు. మృతుని కుటుంబానికి పరామర్శించి ధైర్యం చెప్పారు.మృతుడు అనకాపల్లి జిల్లా కసిం కోట మండల రెవిన్యూ కార్యాలయం లో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్నారు. ఈయన తండ్రి కృష్ణారావు జి మాడుగుల మండల విద్య శాఖ అధికారిగా పని చేస్తూ మృతి చెందారు. తల్లి కొండమ్మ వ%శీ%తల పంచాయతీ లో సర్పంచ్ గా పని చేశారు. సత్యనారాయణ మృతి పట్ల మాజీ మంత్రి మని కుమారి, జి మాడుగుల.ఎంపీపీ కళ్యాణి, తెదేపా నాయకులు మత్స్య రాస వరహాలు రాజు, మండల పార్టీ అధ్యక్షులు వంతల కొండలరావు, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు డప్పోడి వెంకటరమణ,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కిముడు కళ్యాణం వంతాల పంచాయతీ మాజీ ఎంపిటిసి కృష్ణమూర్తి నాయుడు, సీనియర్ నాయకులు సమరెడ్డి నాగబ్బాయి,వంతల మాజీ సర్పంచ్ లు జి కొండబాబు, కిడారి బీమ్ బాబు, సీనియర్ నాయకులుగసాడి రెడ్డి బాబు, టీ కొండలరావు,ఆర్. కొండబాబు,జె. రవికుమార్, ఆరోగ్య శాఖ సిబ్బంది, పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

## గ్రామ ఆరోగ్య పరిశుభ్రత పోషకాహార దినం చిన్న ప్రణాళిక లో భాగంగా



**సెప్టెంబర్ 25 (అఖండభూమి):** ఈరోజు తిరుమలగిరి లో అంబేద్కర్ నగర్ కమ్యూనిటీ హాల్ లో జరిగినా మెడికల్ అసిస్మెంట్ పిల్లల లిఎత్తు %ఁ% బరువును, ఐసిడియస్ అధికారులు మరియు మెడికల్ అధికారుల పర్యవేక్షణలో చూడడం జరిగింది. %ూావీ ఁ హీూావీ%, పిల్లలకి మెదటగా మెడికల్ అస్సెస్మెంట్ మెడికల్ అధికారులు పూర్తి చేశారు, తగినా సూచనలు తల్లిదండ్రులకు కూడా చేశారు, అలాగే బాలామృతం ఉపయోగాలను, మరియు ఎలా ఉపయోగించాలో, ఎన్ని సార్లు %ూావీ% పిల్లలకి, ఎన్నిసార్లు %హీూావీ% పిల్లలకి ఇవ్వాలో, %×జణూ% అధికారులు వివరించారు..ఇట్టి కార్యక్రమంలో తిరుమలగిరి డా . వందన సెక్టార్ సూపర్ వైజర్ కందుకూరి మంగమ్మ ఎంఎల్ పిహెచ్ అధికారి స్వరూపరాణి, అంగన్వాడీ టీచర్ జ్యోతి,ప్రఫుల్లారాణి,ఫరీద,అరుణ ఆయా యాదమ్మ, ఆశా వర్కర్ దానమ్మ లబ్ధిదారులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు..

## తెలుగు విశ్వవిద్యాలయంకు పొట్టి శ్రీరాములు పేరునే కొనసాగించాలి






**ఏటూరునాగారం, సెప్టెంబర్25 అఖండ భూమి:** పొట్టి శ్రీరాములు తెలుగు వర్సటి క ఆర్యవైశ్య నాయకులు అమర జీవి పొట్టి శ్రీరాములు పేరును తీసి వేయాలని గత నెలలో ప్రభుత్వం నిర్ణయంచడం జరిగింది. ఈ అనాలోచిత నిర్ణయం ప్రభుత్వం వెనెక్కి తీసుకోవాలని, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా మండల కేంద్రాల్లో ప్రభుత్వ యంత్రాంగా నికి మేమోరాండం లు సమర్పించాలనే ఆదేశాల మేరకు రాష్ట్ర కార్యదర్శి వంగేటి ఆశోక్ , పిలుపు మేరకు బుధవారం ములుగు జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు సిద్ధం శెట్టి శ్రీనివాసరావు అద్వర్యం లో ఏటూరునాగారం లో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్కకు మెమరాండం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిద్ధం శెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా నడుస్తున్న పొట్టి శ్రీరాములు విశ్వ విద్యాలయానికి పేరు మారిస్తే వైశ్యులు ఏకమై ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో జిల్లా నాయకులు బచ్చు సత్యనారాయణ, బోలసాని గౌరీ శంకర్ వెలుగందుల మాధవ్,,అవొప రాష్ట్ర నాయకులు మడుగూరి నాగేశ్వరరావు, నూక ప్రభాకర్ ఏటూరునాగారం,మంగపేట మహాసభ అధ్యక్షులు బచ్చు సతీష్ ఆనంతుల కృష్ణమూర్తి, మహాసభ నాయకులు గంజి రమేష్,గుంత రమేష్ మడుగురి ప్రసాద్, సిరిపురం చందు, బచ్చు శేఖర్ ,అమర సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఈవో గా కొయ్యడ మల్లయ్య నియామకం



**ఏటూరునాగారం,సెప్టెంబర్25 అఖండ భూమి:** ఏటూరునాగారం మండల ఎం ఈ వో గా కొయ్యడ మల్లయ్య నియామకం చేపట్టారు. ఇంతకుముందు ఈయన స్థానంలో ఆనంతుల సురేందర్ ఉండగా పదవీ విరమణ తో ,ఖాళీ స్థానంలో బుధవారం మల్లయ్య విధుల్లో చేరారు.రెండు రోజుల క్రితం ప్రభుత్వం సీనియర్ ఉపాద్యాయులకు జీవో జారీ చేస్తూ పదోన్నతులు కల్పించిన విషయం తెలిసిందే.మల్లయ్య కూడా ఉపాధ్యాయుడిగా 21 సంవత్సరాలు ఇక్కడే పనిచేశారు.ఈ సందర్భంగా ఆయనకు పలు ఉపాధ్యాయ సంఘాలు కృతజ్ఞతలు తెలిపాయి.

# అధికారుల్లో లోపించిన జవాబుదారీతనం

### పలుశాఖల అధికారుల తీరుపై ప్రజాప్రతినిధుల ఆవేదన అధికారులకు జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు దిశా నిర్దేశం సరికొత్త ఒరవడిలో మండల సర్వసభ్య సమావేశం






**వేపాడ సెప్టెంబర్ 25, అఖండ భూమి:** జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు అధ్యక్షతన బుదవారం మండల సర్వసభ్య సమావేశం సరికొత్త ఒరవడిలో జరిగింది.కొంతమంది అధికారుల్లో జవాబుదారీతనం లోపించిందని ప్రజా ప్రతినిదులు జెడ్పీ చైర్మన్ వద్ద తమ ఆవేదన వ్యక్తం చేశారు. వెలుగు ఏపీఎం వెంకటరమణ తన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ఐదుగురు వీఓఏ లను ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా తొలగించి ఆ స్థానంలో వేరొకరిని తీసుకోవడాన్ని అభ్యంతరం వ్యక్తం చేస్తూ అరిగిపాలెం, ఆతవ తదితర గ్రామాల సర్పంచులునిరుజోగి వెంకటరావు, గొంప వేమనరాము తదితరులు జెడ్పీ చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ మేరకు ఆయన వెలుగు ఏపీఎంను వివరణ కోరగా ఐదుగురిని తొలగించడం నిజమే అని వారిలో ముగ్గురిని నిబంధనల మేరకు తొలగించగా ఇద్దరిని నోటీసులు ఇవ్వకుండా తొలగించడం జరిగిందని ఏపీఎం అంగీకరించారు. జెడ్పీ చైర్మన్ ఆయనను సున్నితంగా మందలిస్తూ తిరిగి వారందరినీ విధుల్లోకి తీసుకొని నిబంధనల మేరకు నోటీ సులివ్వాలని సూచించారు. అలాగే ఎనర్జీ అసిస్టెంట్లు గ్రామాల్లో వీధి దీపాలు వెలిగించడం లేదని, ఎలక్ట్రికల్ ఏఈకి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని దాంతో ప్రజలు మాపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని పలువురు సర్పంచులు జెడ్పీ చైర్మన్ దృష్టికి తీసుకు వచ్చారు. ఎనర్జీ అసిస్టెంట్లుతో తక్షణమే సమావేశం నిర్వహించి వీధి దీపాలు వెలిగించాల్సిన బాధ్యత ఉందని గుర్తు చేయాల్సిందిగా ఎలక్ట్రికల్ ఏఈ సూరిబాబు, ఎంపిడిఓ పట్నాయక్ లకు సూచించారు. అలాగే బానాది పంచాయితీ కార్యదర్శి మూర్తి సరిగా విధులు నిర్వహించక పోగా 90రోజులు దాటినా పంచాయితీ సమావేశం నిర్వహించకుండా తన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని,పారిశుధ్యం పనులను కూడా నిర్వహించడం లేదని గ్రామ సర్పంచ్ కర్రి యశోద జెడ్పీ చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు.ఈ విషయాలను ఎంపిడిఓ, పంచాయితీ విస్తరణ అధికారిని ఉమా దృష్టికి కూడా తీసుకువెళ్ళినా కార్యదర్శి చర్యలు తీసుకోలేదని ఆమె ఫిర్యాదు చేశారు. దీనిపై జెడ్పీ చైర్మన్ అధికారులిద్దరిని వివరణ కోరగా ఈఓపీఆర్డీ ఉమా మాట్లడుతూ సర్పంచ్ కర్రి యశోద ఫిర్యాదు చేసిన మాట వాస్తవమేనని అయితే వ్రాతపూర్వకంగా ఫిర్యాదు ఇవ్వలేదని చెప్పారు. వెంటనే రాత పూర్వకంగా ఫిర్యాదు చేయాలనీ సర్పంచ్ ను ఆదేశించారు. అలాగే మండల వ్యవసాయ అధికారి సీబీ యశ్వంతరావు మట్లాడుతూ మండలంలో ఈ క్రాప్ వందశాతం పూర్తి కాగా ఈకే వైసి 81శాతం పూర్తి చేయడం జరిగిందన్నారు.కొంతమంది ప్రజా ప్రతినిదులు ఈ సందర్భంగా ఎరువులు సకాలంలో అందేలా చూడాలని కోరారు. అలాగే గృహ నిర్మాణాల విషయంలో అన్యాయం జరుగుతోందని ఛైర్మన్ దృష్టికి తీసుకు వెళ్ళగా ఆ సమస్యలన్నింటిని వెంటనే పరిష్కరించాలని హౌసింగ్ ఏఈ గంటా అప్పల నాయుడుకు సూచించారు.అనంతరం అరిగి పాలెం ఎంపీటీసీ టీవీ రమణ తదితరులు మాట్లడుతూ గ్రామంలో పంచాయితీ కార్యాలయం నిర్మాణం పూర్తి చేసి మూడేళ్లు అవుతున్నా ప్రారంభోత్సవం జరగక ఇబ్బందులు పడుతున్నామని చెప్పగా పీఆర్ ఏఈ ఆలీని వివరణ కోరగా ఈ భవనాన్ని నిర్మించిన వ్యక్తి ఇంకా కొద్ది పాటి పనులు పూర్తి చేయలేదని చెప్పగా గ్రామ సర్పంచ్ కు మిగిలిన పనులు అప్పగించి స్థానిక ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభం జరిగేలా చూడాలని కోరారు. అలాగే మండల ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ, ఏపీసిఎన్ ఎఫ్ మండల బాద్యురాలు పైలా వసంత తదితరులు మట్లాడుతూ బిందు, తుంపర సేద్యం, ప్రకృతి వ్యవసాయంపై సభ్యులకు అవగాహణ కల్పించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ పట్నాయక్, మండల తహసీల్దార్ సన్యాసినాయుడు, వైస్ ఎంపీపీ అడపా ఈశ్వరరావు, డిసిసిబి మాజీ ఛైర్మన్ వేచలపు చినరామునాయుడు, ఆర్ అండ్ బి, ఆర్టీసి అదికారులు మినహా ఇతర అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## యానాం అభివృద్ధికి అడుగడుగునా అడ్డుపడుతున్న మల్లాడి కృష్ణారావు



**యానం సెప్టెంబర్ 25 (అఖండభూమి):** యానం అభివృద్ధికి అడుగడుగునా అడ్డుపడుతున్న మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు విలేకరుల సమావేశంలో శాసనసభ్యులు గొల్లపల్లి శ్రీనివాస అశోక్.గుండు కొట్టించుకొని సున్నం బొట్లు పెట్టించుకొని ఊరి-వదిలి వెళ్లిపోతానని అనేక వాగ్దానాలు 30 సంవత్సరాల నుండి చెబుతూనే ఉన్నావు వెళ్లిపోవడానికి రెడీగా ఉండు మల్లాడిని హెచ్చరించిన శాసనసభ్యులు గొల్లపల్లి శ్రీనివాస అశోక్.పుదుచ్చేరి సి.ఎం రంగసామి కి ప్రధాన అనుచరుడిగా ఆయన వద్దే ఉంటూ పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ-ప్రతినిధి పదవిహోదాలో ఉన్న మల్లాడి కృష్ణారావు యానాంలో ఒక పేకాటక్లబ్ ను ముయించడానికి నాకు ఏంటి సంబంధం, పేకాట క్లబ్ కి నాకు ఎటువంటి సంబంధం లేదని పలుమార్లు పత్రికా ముఖంగా ప్రజలకు తెలియజేయడం జరిగింది.నీవు అకారణంగా ఆరోపణలు చేయడం భావ్యం కాదని గొల్లపల్లి శ్రీనివాస అశోక్ అన్నారు.ఇటీవల మల్లాడి చేసిన ఆరోపణలకు సమాధానం చెప్పేందుకు మంగళవారం ఎమ్మెల్యే గొల్లపల్లి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో గొల్లపల్లి మాట్లాడుతూ ముఖ్యమంత్రిని తన జేబులో పెట్టుకొని చిన్న పేకాటక్లబ్ ను మూసి-వేయించకుండా దానిని నా-పై నింద మల్లాడి వేయడం బాధాకరమన్నారు. పేకాటక్లబ్ ని మూసివేయించాలని మున్సిపల్ కమీషనర్ ఆదేశాలు జారీచేసినని అయితే నిర్వాహకులు కోర్టునుంచి 10రోజులకు అనుమతి తెచ్చుకున్నారని సమయం అయిన వెంటనే మూసివేయిస్తామని మున్సిపల్ కమీషనర్ చెప్పారని తెలిపారు. ఇవేవీ తెలియకుండా ఇష్టా-రాజ్యాంగా రాజకీయం చేయడం ఎంతవరకు సమంజసమని దీనికి సమాధానం రాబోయే ఎన్నికలలో ప్రజలు చెబుతారని, మూసివేసిన క్లబ్ గురించి ధర్నా చేయడంలో మల్లాడి అంతర్యం ఏమిటని ప్రశ్నించారు.తక్షణం పేకాటక్లబ్బు నిరోధించేవిధంగా అసెంబ్లీలో జూదనిషేధ చట్టాన్ని తీసుకురావాలని ఎమ్మెల్యే గొల్లపల్లి డిమాండ్ చేశారు.ఈ సమస్యపై సీ.ఎం, మంత్రులు-అధికారులు చొరవచూపాలని విజ్ఞప్తి చేశారు... సి.ఎస్.ఆర్ ఎమ్మెల్యే-ల్యాడ్,ఎం.పి ల్యాడ్ నిధులు తెస్తుంటే పనుల జరగకుండా అభివృద్ధి నిరోధకుడిగా మల్లాడి మారారని రీజెన్సీ ఫ్యాక్టరీ ప్రారంభించాలంటే యాజమాన్యం తన కాళ్ల వద్దకు రావాలని ఆవిధంగా సి.ఎం రంగసామికి చెప్పింది మీరు కాదా?? మల్లాడిపై ఎం.పి వైధిలింగం సైతం తీవ్ర విమర్శలు చేసారన్నారు తాను ఏమైనా సంతకాలు పెట్టి పేకాటక్లబ్ తెచ్చానా అని ఈ సందర్భంగా ప్రశ్నించారు. శాసనసభ్యుడినని సైతం చూడకుండా చులకనగా-హేళనగా మల్లాడి మాట్లాడుతున్నారని మల్లాడి పద్ధతి మార్చుకోవాలన్నారు విద్యుత్ ఛార్జీల పెంపు కి కారణం నువ్వు కాదా? 25 సంవత్సరాల పరిపాలనలో కోట్లాది రూపాయల విద్యుత్ బిల్లులు,మున్సిపాలిటీ పన్నులు సంస్థలకు వత్తాసు పలికింది నీవు కాదా??చేసినవన్నీ చేసి యానం సర్వనాశనం కావడానికి కారకుడుడైన మల్లాడియే కాదా?ఆ బిల్లులు ఇప్పుడు అదనపు చార్జీల రూపంలో ప్రజల వద్ద నుండి వసూలు చేసుకుంటున్న దానికి కారణం నీవే కాదా?? అభివృద్ధి విషయంలోకి వస్తే 3 సంవత్సరాలుగా యానాం అభివృద్ధిని మల్లాడి కృష్ణారావు అడ్డుకుంటున్నారని యానాం శాసనసభ్యులు గొల్లపల్లి ఆవేదన వ్యక్తం చేశారు.మత్స్యకారుల నష్టపరిహారం సైతం కొంత నగదు నీ-అనుచరులతో తీసుకోవడం నిజం కాదా??యానం శాసనసభ్యులుగా యానం అభివృద్ధి కోసం కృషి చేస్తుంటే అడ్డుకున్నది ఎవరు నీవు కాదా మల్లాడి ??. యానం ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు నా వంతు ప్రయత్నాలు చేసినా సీ.ఎం రంగస్వామితో అభివృద్ధి పనులు గాని నిధులు గాని రానివ్వకుండా అడ్డుకుంటున్నది ఎవరు నీవు కాదా మల్లాడి... సీ.ఎం రంగస్వామితో యానాం అధికారులుకు ఆదేశాలు జారీ చేస్తున్నది మాజీ మంత్రి మల్లాడియే కాదా?ఎమ్మెల్యే గా ఉంటూ యానాం ప్రజలకు ప్రభుత్వం హాస్పిటల్ లో వైద్యం అందించలేకపోతున్నాను అనే ఆవేదన యానం శాసనసభ్యులుగా ఉండిపోయిందన్నారు.నామీద కోపం యానాం అభివృద్ధిపై మరియు ప్రజలపై ఎందుకంటూ మల్లాడిపై ఎమ్మెల్యే గొల్లపల్లి ఆవేదన చెందారు.ప్రజలు యోగ-క్షేమాలు కోసం నాకుటుంబాన్ని వదిలి ప్రతీక్షణం కష్టబడుతున్నానని కనీస జ్ఞానం లేకుండా మల్లాడి ప్రవర్తించడం బాధాకరమని,హెచ్-ఆర్ సంస్థ మొత్తం పాండిచ్చేరి స్టేట్ లోనే ఉందని హెచ్-ఆర్ సంస్థ వల్ల నాకు ఏదో డబ్బులు ఊడి-పతున్నాయని మల్లాడి చెప్పడం హాస్యాస్పదంగా ఉందని హెచ్-ఆర్ సంస్థ వల్ల ప్రజలు ఇబ్బందులు పడకుండా నా-సొంత డబ్బులతో కొన్ని నెలల హెచ్.ఆర్ కార్మికులకు జీతం ఇచ్చానని,అతి పురాతనమైన యానం మీసాల వెంకన్న ఆలయం నేనేదో ఆపుతున్నానని ప్రగల్భాలు పలుకుతున్నాడు మల్లాడి నేను ఆలయ కమిటీ పైనే చెన్నై హైకోర్టులో కేసు వేసాను తప్ప గుడిపై ఎటువంటి కేసు వేయలేదని గుడిని కట్టకుండా ఎవరు ఆపడం లేదని గొల్లపల్లి తెలిపారు.మల్లాడికి రాజకీయాలు అంటే ప్రేమ ఉండాలి కానీ ద్వేషం ఉండకూడదని యానాంలో కొంతమంది కుతంత్రా రాజకీయాలు చేస్తున్నారని యానాంలో మళ్ళీ నేను (గొల్లపల్లి)గెలిస్తే గుండు గీయించుకుని- నామాలు పెట్టుకుని ఊరు విడిచి వెళ్లిపోతానని అంటూ ప్రగల్భాలు పలుకుతున్నా మల్లాడి ఇదే మాట ఆంధ్రాలో వైయస్ జగన్మోహన్ రెడ్డి పెట్టిన బహిరంగ సభలో మల్లాడి రాజకీయాలకు దూరంగా ఉంటానని తెలిపాడని మల్లాడి చెప్పేవన్నీ సొల్లు మాటలేనని ఇతను పదవీకాంక్షుడని ప్రజలకు ఎటువంటి సంక్షేమ పథకాలు ఇవ్వడంలో గత 25 ఏళ్ల నుండి విఫలమైన మల్లాడి అని,,ప్రజలు సమస్యలు తీర్చలేని మల్లాడిఅని,,మల్లాడి ని నమ్ముకున్న అధికారులు జైలు కు వెళ్లారని, కొంత మంది అయితే మరణం చెందారని ఇలాగ చెప్పుకుంటూ పోతే అనేకమని అన్నారు. యానాంలో గత 25 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా పుదుచ్చేరి రాష్ట్ర మంత్రిగా పనిచేసి న మల్లాడి యానం ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి చక్కదిద్దలేక పోయాడని మల్లాడి ఉన్నప్పుడు యానం నియోజకవర్గం లో సుమారు 100 కు పైగా కర్మాగారాలు ఉండేవని ఇతను యానం ఎమ్మెల్యేగా-మంత్రిగా ఉన్నప్పుడు ఒక్కొక కర్మగారము కనుమరుగు అయిపోయాయని ఈ-ఘనత కూడా మల్లాడిదే నని ఇతను యానం నియోజవర్గ ప్రజలకు చేసిందేమీ లేదని యానాం ప్రజలుకు నువ్వు ఏం-చేసావు మనం ఏం- చేసామో దానిపై మాట్లాడాలంటూ ఎమ్మెల్యే గొల్లపల్లి మల్లాడికి సూటిగా మీడియా సమావేశంలో యానం శాసనసభ్యులు గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ అన్నారు.

## వైయస్ షర్మిల ఇచ్చిన పిలుపు మేరకు ధాలి బచావో

**అమలాపురం సెప్టెంబర్ 25 (అఖండభూమి):** అమలాపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండేటి చిట్టిబాబు ఆధ్వర్యం లో నిరసన కార్యక్రమం నిర్వహించారు.నాయకులు స్టీలు పల్లాలు గరిటెలతో శబ్దం చేస్తూ నిరసన చేసారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా రాష్ట్ర మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ హాజరైయ్యారు.గౌతమ్ మాట్లాడుతూ బీసీ ఎస్సీ ఎస్టీ ముస్లిం మైనారిటీలకు 50 ఏళ్లకే పింఛన్ ఇస్తామని మేని ఫెస్టోలో హామీ ఇచ్చారని,నిరు ద్యోగ యువతకు నెలకు 3000 రూపాయలు ఇస్తామని,తల్లికి వందనం ప్రభుత్వ పథకం కింద స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి 15000 ఇస్తామని,ఈ హామీలన్నీ ఏమయ్యాయని ప్రభుత్వం సమాధానం చెప్పాల ని డిమాండ్ చేశారు.జిల్లా అధ్యక్షులు కొండేటి చిట్టిబాబు మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తా మని,ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తామన్నారు, ఇప్పుడు వరకు అమలు చేయలేదని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుపరిచి న దాఖలు లేవని ప్రతినెలా పెన్షన్ తప్ప ఏమీ ప్రజలకు అందడం లేదని,వంద రోజులు పండగ చేసుకుంటుందని ఏమి సాధించారని పండగ చేసుకుం టున్నారని ఈ కూటమి ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇంటింటికి 100 రోజులు పండగ స్టిక్కర్లు అంటించటంకోసం ప్రభుత్వం ఉద్యోగులను ఇంటింటికి తిప్పి వాడుకుంటున్నారని అన్నారు. దీని మీద బుధవారం కలెక్టర్కు వినతి పత్రం ఇస్తున్నామని వెంటనే అమలు చేయని పక్షం లో రాష్ట్ర కాంగ్రెస్పార్టీ ఆధ్వ ర్యంలో ఉద్యమం ఉధృతం చేస్తామని తెలిపారు. జిల్లా ఇంచార్జ్ శ్రీనివాస్ మాట్లాడు తూ తిరుపతి లడ్డు పై వచ్చిన అనుమానాలను ప్రభుత్వం వెంటనే సిబిఐ దర్యాప్తుకి ఇచ్చి దోషులను వెంటనే శిక్షించాలని ప్రజలకు వచ్చిన అపోహలను పోగొట్టాలని అన్నారు.పట్టణ అధ్యక్షులు వంటెద్దు బాబి మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలు వెంటనే అమలు చేయాలని చంద్రబాబు మాట నిలబెట్టుకోవాలని అన్నారు. నియోజకవర్గ ఇంచార్జ్ సుభాషి ని మాట్లాడుతూ ప్రభుత్వ పథ కాలు అమలు చేయకుండా తిరుపతి లడ్డు అంశాన్ని తీసు కువచ్చి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు.ఈ కార్య క్రమంలో ఏఐసీసీ సభ్యులు చీకట్ల అబ్బాయి,యార్లగడ్డ రవీంద్ర, జిల్లా బీసీ సెల్ చైర్మన్ కుడుపూడి శ్రీనివాస్,ఎస్సీ సెల్ చైర్మన్ వడ్డీ నాగేశ్వరరావు, మాచవరపు శ్రీమన్నారాయణ, వాకపల్లి రాంబాబు, అప్పన రామకృష్ణ,చిలకపాటి శ్రీధర్, అడపా మాచరయ్య, మొల్లేటి వెంకటేశ్వరరావు,అరిగెల రాంబాబు,కొండేటి వెంకటేశ్వర రావు, కొండేటి స్టాలిన్,బొంతు రాజేంద్ర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.




## అర్హత కలిగిన కొత్త ఓటర్లను గుర్తించి నమోదు చేసుకునే విధంగా అధికారులు సహకరించాలి

### జిల్లా కలెక్టర్ ఆఫీస్.



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25( అఖండ భూమి):** అర్హత కలిగిన కొత్త ఓటర్లను నమోదు చేసుకునే విధంగా సహకరించాలని, బూత్ స్థాయి ఏజెంట్లను నియమించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం రోజున వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అర్హత కలిగిన కొత్త ఓటర్ల పేర్లను నమోదు చేయాలని సూచించారు. బూత్ స్థాయి అధికారులతో సమన్వయం చేసుకునే విధంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు బూత్ స్థాయి ఏజెంట్లను నియమించాలని అన్నారు. వచ్చే అక్టోబర్ 29 న ఇంటిగ్రేటెడ్ డ్రాఫ్ట్ రోల్ ప్రచురించడం జరుగుతుందని, అట్టి డ్రాఫ్ట్ రోల్ లో అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉన్నట్లయితే నవంబర్ 9, 10 తేదీలలో స్పెషల్ క్యాంపెయిన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అట్టి దానిలో తెలియపరచవచ్చని, ప్రతీ బూత్ స్థాయి అధికారికి తెలియపరచి వచ్చు ని తెలిపారు. ఫైనల్ పబ్లికేషన్స్ జనవరి 6, 2025 న ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటి వరకు ఇంటింటి సర్వే కామారెడ్డి లో 97.52 శాతం, జుక్కల్ లో 98.02 శాతం, ఎల్లారెడ్డి లో 99.24 శాతం చేయడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సరళ, తదితరులు పాల్గొన్నారు.

## బిక్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నియామకమైన చైర్మన్ పాతరాజు



**కామారెడ్డి జిల్లా సెప్టెంబర్ 25 (అఖండభూమి):** వైస్ చైర్మన్ స్వామి మర్యాదపూర్వకంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గారిని కలిసి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది తెలంగాణలోని అగ్రికల్చర్ మార్కెట్ కమిటీలకు కొత్త పాలకవర్గాన్ని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కామారెడ్డి జిల్లాలోని బిక్నూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీకు చైర్మన్, ఉపాధ్యక్షులు, కొత్త పాలకవర్గాలను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పచ్చని చెట్లపై.. మున్సిపల్ గొడ్డలి వేటు..?

నాటేది మేమే.. అడ్డొస్తే నరికేది మేమే..?

సుమారు 200 అవెన్యూ ప్లాంటేషన్ చెట్ల నరికి వేత..?

ఇదేనా సుందరీకరణ..?




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్: 25 (అఖండ భూమి):** ఆర్మూర్ మున్సిపల్ అధికారులు డివైడర్ల మధ్యన నాటిన సుమారు 200 పచ్చని చెట్లను నరికి వేయడం పట్టణంలో హాట్ టాపిక్ గా మారింది. వివరాలు సేకరిస్తే ఏ పుగా పెరిగిన చెట్లతో ప్రజలకు ఇబ్బందిగా మారిందని ఫిర్యాదులు రావడంతో చెట్లను నరికి వేయవలసి వచ్చిందని మున్సిపల్ అధికారులు వివరణ ఇస్తున్నారు..? చెట్లతో ఇబ్బందిగా మారిందని ఎన్ని ఫిర్యాదులు వచ్చాయి..? అనే విషయంపై మున్సిపల్ అధికారులు చెప్పకపోవడం గమనార్హం..? రాత్రి వేళల్లో డివైడర్ల మధ్యలో చెట్లు ఉండడం వల్ల ఎదురుగా వస్తున్న వాహన వెలుతురు కళ్ళపై పడేది కాదు. ఇప్పుడు ఎదురుగా వస్తున్న వాహన ఎల్ ఈ డి లైట్లతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు. వచ్చే దీపావళికి చెట్లకు విద్యుత్ దీపాలను అలంకరించి చక్కగా ముస్తాబు చేస్తారు. దీపావళి నాటికి 15 రోజుల్లో ఇగురుతోపాటు కొమ్మలు మొలుస్తాయని అధికారులు ఎంచక్కా వివరణ ఇస్తున్నారు. చెట్లు నాటుట నరుకుట కేనా..? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.. కొందరైతే రాజకీయ నాయకుల ఫోటోలు కనబడడం లేదనే..? చెట్లను నరికేశారని..? నరికేశాక మున్సిపల్ అధికారులు కహానీలు చెబుతున్నారని ఆరోపిస్తున్నారు..?

## చాకలి ఐలమ్మ విగ్రహన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మంత్రి సీతక్క









**ఏటూరునాగారం, సెప్టెంబర్25 అఖండ భూమి:** ఏటూరునాగారం లోని స్థానిక వై జంక్షన్ దగ్గర రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని బుధవారం ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య పంచాయతీ రాజ్ గిరిజన శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కలిసి విగ్రహ ఆవిష్కరణ చేశారు.అనంతరం రజక సంఘం ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ చాకలి ఐలమ్మ వారి వృత్తి నే ఇంటి పేరుగా మార్చుకున్న మేధావి అని కొనియాడారు. ఐలమ్మ తన జీవితం భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి నుండి విముక్తి కోసం పోరాడి,తన జీవితాన్నే త్యాగం చేసిన గొప్ప మహనీయురాలు అని అన్నారు.మండల కేంద్రంలో అసలైన ప్రదేశం లో ఇలాంటి వారి విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో రజక సంఘం వారికి కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా ఐలమ్మ మనవరాలికి మహిళా సంక్షేమం లో కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదవి ఇచ్చారని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా, ములుగు జిల్లా ఓఎస్డీ మహేష్ భగవత్ గీతే స్థానిక ఏఎస్పీ శివం ఉపాధ్యాయ సిఐ అనుముల శ్రీనివాస్ పలువురు అధికారులు రజక సంఘం జిల్లా నాయకులు, మండల అధ్యక్షుడు ముక్కెర లాలయ్య, కోశాధికారి భిక్షపతి,ప్రధాన కార్యదర్శి పర్వతాల ఎల్లయ్య, తో పాటు మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డి మార్ట్ లో ఆకస్మికంగా తనిఖీలు..



కల్తీగా అనుమానించి సుమారు 20 కేజీల టీ పౌడర్ సీజ్..

**సూర్యాపేట, సెప్టెంబర్ 25 (అఖండభూమి):** సూర్యాపేట పట్టణంలో బుధవారం డి మార్ట్ ని వి.జ్యోతిర్మయి,జోనల్ ఫుడ్ కంట్రోలర్, సూర్యాపేట జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ ఆర్ కిరణ్ కుమార్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసి పలు అనుమానిత ఆహార పదార్థాల శాంపిల్స్ లను సేకరించి ప్రయోగశాలకు పంపిస్తామని తెలపారు.అక్కడ లూస్ గా అమ్ముతున్న టీ పౌడర్ ని కల్తీ ఉన్నట్లు అనుమానించి శాంపిల్స్ తీసుకొని ల్యాబ్ కు పంపిస్తున్నట్లు తెలపడం జరిగింది. ప్రయోగశాల నివేదికల ఆధారంగా వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.ఆహార పదార్థాలలో రంగులు హానికరమైన కెమికల్స్ ని ఉపయోగించరాదని యాజమాన్యంను హెచ్చరించారు. అలాగే వివిధ వ్యాపారులకు లైసెన్సు లేకుండా వ్యాపారాలు చేస్తే క్రిమినల్ చర్యలు తప్పవని ప్రతి ఒక్క ఫుడ్ బిజినెస్ ఆపరేటర్ తప్పనిసరిగా లైసెన్స్ పొందాలని సూచించారు. నాణ్యతలేని,శుభ్రత పాటించని పలు దుకాణాల వారికి ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ చట్ట ప్రకారం షెడ్యూల్ 4 కింద చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఫస్సై ప్రకారం పలు నోటీసులు జారీ చేసారు. తర్వాత కల్తీగా అనుమానించి సుమారు 20 కేజీల టీ పౌడర్ ని సీజ్ చేశారు.

## ఎంఈవో గా కొయ్యడ మల్లయ్య నియామకం



**ఏటూరునాగారం,సెప్టెంబర్25 అఖండ భూమి:** ఏటూరునాగారం మండల ఎం ఈ వో గా కొయ్యడ మల్లయ్య నియామకం చేపట్టారు. ఇంతకుముందు ఈయన స్థానంలో ఆనంతుల సురేందర్ ఉండగా పదవీ విరమణ తో ,ఖాళీ స్థానంలో బుధవారం మల్లయ్య విధుల్లో చేరారు.రెండు రోజుల క్రితం ప్రభుత్వం సీనియర్ ఉపాధ్యాయులకు జీవో జారీ చేస్తూ పదోన్నతులు కల్పించిన విషయం తెలిసిందే.మల్లయ్య కూడా ఉపాధ్యాయుడిగా 21 సంవత్సరాలు ఇక్కడే పనిచేస్తున్నారు.ఈ సందర్భంగా ఆయనకు పలు ఉపాధ్యాయ సంఘాలు కృతజ్ఞతలు తెలిపాయి.

## ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని టూరిజం వీక్ సందర్భంగా హెరిటేజ్ వాక్

జిల్లాలోని పర్యాటక కేంద్రాల సందర్శన.

జిల్లాలోని సుందర దృశ్యాలను గతంలో చూడలేకపోయాం. జిల్లా కలెక్టర్కు తెలిపిన విద్యార్థులు.

పర్యాటక కేంద్రాల సందర్శనకు బయలుదేరిన బస్సులను ప్రారంభించిన డి ఈ ఐ ఓ, డి ఈ ఓ.




**సూర్యాపేట, సెప్టెంబర్ 25 (అఖండభూమి):** ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా జిల్లాలోని పర్యాటక కేంద్రాల సందర్శనకు వెళుతున్న బస్సులను జండా ఊపి ప్రారంభించిన డి ఈ ఐ ఓ బాలు నాయక్, అశోక్ కుమార్,. బుధవారం ఉదయం 9 గంటలకు సూర్యాపేట పట్టణంలోని జూనియర్ కాలేజీ నుండి జిల్లాలోని పర్యాటక ప్రదేశాలను సందర్శించడానికి బయలుదేరిన విద్యార్థిని విద్యార్థులు మన మనఊరి ప్రకృతి అందాలు మనం చూసామా జిల్లాలోని చింతలపాలెం మండలంలో గల పులిచింతల ప్రాజెక్టు పిల్లలమర్రి శివాలయం, దురాశ పల్లి లోని లింగమంతుల స్వామి దేవాలయం, నాగారం మండలంలోని ఫణిగిరి లో గల బుద్ధిష్ట్ మ్యూజియం, మూసీ నది, చివ్వెంల మండలంలోని ఉండ్రుగొండ, మట్టపల్లి లోని లక్ష్మీనరసింహస్వామి దేవాలయం, పాలకీడు మండలంలోని జాన్పాడుదర్గా, హుజూర్నగర్ మండలంలోని బూరుగడ్డ లోగల అనంత పద్మనాభ స్వామి దేవాలయం, జాజిరెడ్డిగూడెం మండలంలోని అరవపల్లి గ్రామంలో గల లక్ష్మీనరసింహస్వామి దేవాలయం. వీటన్నింటిని ప్రపంచ పర్యాటక దినోత్సవ వారంలో భాగంగా పాఠశాల విద్యార్థులను మన జిల్లా చరిత్ర తెలిసే విధంగా పర్యాటక కేంద్రాల సందర్శనకు ది 25, 26 ,27, మూడు రోజులు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జిల్లాలోని విద్యార్థులకు ఇట్టి అవకాశాన్ని కల్పించినట్లు డీఈవో అశోక్ కుమార్ తెలిపారు.జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఉండుగొండ సందర్శన అనంతరం తిరిగి వస్తుండగా శ్రీ మేధా జూనియర్ కాలేజ్ నారాయణ జూనియర్ కాలేజ్ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, శ్రీనిధి జూనియర్ కాలేజ్, శ్రీలక్ష్మి వెంకట వెంకటేశ్వర జూనియర్ కాలేజ్ ఎస్ఆర్ జూనియర్ కాలేజ్ జూనియర్ కాలేజీ లకు చెందిన విద్యార్థిని విద్యార్థులు జిల్లా కలెక్టర్ ను కలిశారు ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు మాట్లాడుతూ ప్రపంచ పర్యాటక దినోత్సవ సందర్భంగా మన జిల్లాలోని ప్రకృతి అందాలను గతంలో ఎప్పుడూ చూడలేదని ఈ అవకాశాన్ని కల్పించినందుకు జిల్లా కలెక్టర్కు వారు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రాంతాలు జాగ్రత్తగా సందర్శించాలని ఇక్కడ ఉన్న కోనేరులలో దిగవద్దని మీకు ఎలాంటి అనుమానం ఉన్న ఇక్కడ ఏర్పాటు చేసిన గైడ్ ని అడిగి తెలుసుకోవచ్చని జాగ్రత్తగా చూసి తిరిగి వెళ్లాలని కలెక్టర్ వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ పి యాదయ్య సిహెచ్ కృష్ణ శ్రీనివాస్ ప్రవీణ్ కుమార్ నవీన్ అధికారులు ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలి

రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.

విద్యార్థినులతో కలిసి అల్పాహారం చేసిన మంత్రి, కలెక్టర్.

గిరిజన సంక్షేమ, షెడ్యూల్ కులముల బాలికల వసతి గృహాల సందర్శన.

హాస్టల్ల నిర్వహణ తీరుపై సంతృప్తి వెలిబుచ్చిన మంత్రి.

**ములుగు,సెప్టెంబర్25 అఖండ భూమి:** వసతి గృహాల్లో విద్యార్థులకు ప్రతిరోజూ మెనూ ప్రకారం రుచికరమైన పౌష్టికాహారం అందించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా , స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క సూచించారు.బుదవారం ములుగు జిల్లా కేంద్రం లోని గడిగడ్డ గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహం ను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. తో కలసి సందర్శించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క విద్యార్థులతో మాట్లాడి వసతి, సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. చదువు ఎలా సాగుతోందని విద్యార్థులను అడిగారు. మంచి విద్యను అభ్యసించాలని సూచించారు.భోజనం ఎలా వుంది, అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. అనుమతి లేకుండా విద్యార్థినులు బయటకు వెళ్తున్నారా అని వార్డను అడిగారు. ఈ సందర్భంగా మంత్రి, కలెక్టర్ విద్యార్థినిలతో కలసి అల్పాహారం చేశారు. అతిథిగా వచ్చి తమతో పాటు కింద కూర్చుని మంత్రి, కలెక్టర్ భోజనం చేయడంతో ఆ విద్యార్థినుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. మెనూ ప్రకారం అల్పాహారం, మధ్యాహ్న భోజనం ఇస్తున్నారా? లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అల్పాహారం నాణ్యతను పరిశీలించెందుకు విద్యార్థులతో పాటు కింద కూర్చొని వారితో ముచ్చటిస్తూ భోజనం చేశారు. ఉప్మా బాగుందని, రోజూ ఇలాగే మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన అల్పాహారం, భోజనాన్ని విద్యార్థులకు అందించాలని సూచించారు.హాస్టల్లో ఉన్న ఖాళీ స్థలంలో షెడ్డును (డైనింగ్ హాల్) నిర్మిస్తే విద్యార్థినిలు అల్పాహారం, భోజనం చేసేందుకు అనువుగా ఉంటుందని దసరా సెలవుల్లో షెడ్ నిర్మించాలని మంత్రి తెలిపారు.అనంతరం మంత్రి ప్రక్కనున్న షెడ్యూల్ కులముల బాలికల వసతి గృహం ను సందర్శించారు. విద్యార్థులను పలుకరించి వారికి అందిస్తున్న భోజన, వసతి సదుపాయాలు, రోజువారీ దినచర్య గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినిలు భోజనం చేసేందుకు డైనింగ్ హాల్ లేదని నిర్వాహకులు మంత్రి కి తెలుపగా, ఖాళీ స్థలంలో దసరా సెలవుల్లో షెడ్ (డైనింగ్ హాల్) ను నిర్మించాలని మంత్రి తెలిపారు.ఇంకనూ ఏమైనా మౌలిక సదుపాయాలు అవసరం ఉన్నట్లయితే కలెక్టర్ దృష్టికి తీసుకుని రావాలని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ టి డి ఓ దేశిరాం, జిల్లా షెడ్యూల్ కులాల అధికారి బానోత్ లక్ష్మణ్, డివి హెచ్ ఓ కొమురయ్య, డి డబ్లు ఓ ఇంచార్జీ శిరీష, డి పి ఓ దేవ్ రాజ్, ఎం.పి.డి. ఓ రామకృష్ణ, తహసిల్దార్ విజయ భాస్కర్, ఐ టి డి ఏ ఎస్ ఓ రాజ్ కుమార్, ఎంపి ఓ రహీం,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







## పిడిఎస్యు 50 వసంతాల స్వర్ణోత్సవ సభను జయప్రదం చేయండి

శాస్త్రీయ విద్య సాధనకై పోరాడాలి.

యరగాని లక్ష్మయ్య, పిడమర్తి లింగయ్య పిడీఎస్యు పూర్వ నాయకులు




**సూర్యాపేట, సెప్టెంబర్ 25 (అఖండభూమి):** హైదరాబాద్ లో సెప్టెంబర్ 30న ఉస్మానియా యూనివర్సిటీ లోని ఠాగూర్ ఆడిటోరియంలో జరుగు పి.డి.ఎస్.యు. 50 వసంతాల స్వర్ణోత్సవ సభ, అక్టోబర్ 1న ఆల్ ఇండియా పి.డి.ఎస్.యు. ఆవిర్భావ సభలకు విద్యార్థిలోకం అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పి.డి.ఎస్.యు. రాష్ట్ర సహయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ రోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) పూర్వ,ప్రస్తుత నాయకులు కలిసి పిడిఎస్యు"50 వసంతాల స్వర్ణోత్సవ సభల వాల్ పోస్టర్స్" ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా పీడీఎస్యు పూర్వ నాయకులు యరగాని లక్ష్మయ్య, పిడమర్తి లింగయ్య,ప్రస్తుత రాష్ట్ర సహయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్ లు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 78 సంవత్సరాల స్వాతంత్ర భారతదేశంలో పేదలకు ఉచిత, నాణ్యమైన, కామన్ విద్యా విధానాన్ని అందించడంలో పూర్తిగా విఫలమయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో పాలకులు హై స్కూల్ నుండి యూనివర్సిటీల స్థాయి వరకు విద్య ను ప్రైవేట్, కార్పొరేట్ ,సామ్రాజ్యవాద పెట్టుబడిదారులకు కట్టబెట్టడం వలన విద్యారంగం నేడు పూర్తిగా వ్యాపారమయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.గత 50 ఏళ్ల నుండి విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం, విద్యార్థుల హక్కుల కోసం ,శాస్త్రీయ విద్య, సమసమాజ స్థాపన ధ్యేయంగా పి.డి.ఎస్.యు. ఉద్యమించిందని గుర్తు చేశారు. ఈ క్రమంలో మెరికల్లాంటి విద్యార్థి నాయకులైన జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ (జెసిఎస్ ),శ్రీపాద శ్రీహరి, బొమ్మ సాంబయ్య,కోలా శంకర్, చేరాలు, రంగవల్లి ,వరహాలు, రమణయ్య, మధుసూదన్ రాజ్, మారోజు వీరన్న, వీరారెడ్డి లాంటి ఎంతోమంది విద్యార్థి నాయకులు ఉద్యమంలో అమరులయ్యారని గుర్తు చేశారు.హైదరాబాదులో జరిగే 50 వసంతాల స్వర్ణోత్సవ సభలో 50 ఏళ్ల విద్యార్థి ఉద్యమాన్ని సమీక్షించి, విద్యార్థి అమరవీరుల స్ఫూర్తితో, నూతన ఉత్తేజంతో భవిష్యత్ విద్యారంగ సమస్యల పరిష్కారానికిపెద్ద ఎత్తున సంఘటితంగా విద్యార్థి ఉద్యమాలను నిర్వహిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. నాయకులు విజయ్,రాజు, వెంకటేష్, మహేష్, లోకేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## స్మరణమే తప్ప మరణం లేని గాయకుడు బాలు



**సూర్యాపేట, సెప్టెంబర్: 25 (అఖండ భూమి):** స్వర్ణ మే తప్ప మరణం లేని గాయకుడు పద్మశ్రీ పండితారాధ్యుల బాల సుబ్రమణ్యం అని సుధాకర్ పీవిసి అధినేత మీలా మహదేవ్,మనం వికాస వేదిక అధ్యక్షులు పెద్ది రెడ్డి గణేష్ అన్నారు.బుదవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సుధా బ్యాంక్ లో బాలసుబ్రమణ్యం 4 వర్ధంతి సందర్భంగా సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా భారతీయులు నేడు ఆయన వర్ధంతి జరుపుకుంటున్నారని తెలిపారు. 19 భాషల్లో 50 వేల పాటలు పాడి 3 తరాలకు ఆయన తన గాత్రాన్ని అందించారని కొనియాడారు. ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది అభిమానులను సంపాదించుకున్న మహానేత ఆయనని కొనియాడారు. ఎస్పీ బాలసుబ్రమణ్యానికి సూర్యాపేట సుధా బ్యాంకుకు సుధాకర్ పివిసికి ఎంతో అవినాభావ సంబంధం ఉందన్నారు. తెల్లవారుజామున సుప్రభాత సేవతో ప్రారంభమై అర్ధరాత్రి మీ గుడిలోనూ ఏ వీధిలోను ఓ లాలి పాట తోనే ఆయన ప్రస్థానం ఉందన్నారు. మానవ జీవన స్రవంతి లో ఆయన పాట ఒక భాగము అని అన్నారు. అలాంటి మహానుభావుని స్మరించుకోవడం సంగీత అభిమానులకు బాధ్యత అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సుధా బ్యాంకు డైరెక్టర్లు కక్కిరేనీ చంద్రశేఖర్, బోనగిరి భాస్కర్, . పొనుగోటి నిర్మల, ఇరిగి కోటేశ్వరి,గెల్లి అంజన్ ప్రసాద్,గుండా రమేష్, మహంకాళీ సోమయ్య, కర్నాటి కృష్ణ,చారి తదితరులు పాల్గొన్నారు.


## ఉత్తమ అంగన్వాడి టీచర్ గోలి కరుణ జ్యోతి..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25 (అఖండ భూమి):** ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో గల ఆర్మూర్ మండలం గోవింద్ పెట్ గ్రామ అంగన్వాడి టీచర్గా చేస్తున్న గోలి కరుణ జ్యోతి (1) సెప్టెంబర్ మాసంలో ప్రారంభమైన పోషణ అభియాన్ పోషణ మాసంలో పిల్లలకు. గర్భవతులకు. బాలింతలకు పౌష్టిక ఆహారం అందించడంలో. అంగన్వాడి సెంటర్ నిర్వాహణలో ఉత్తమ సేవలు అందించినందుకు ప్రభుత్వం గోలి కరుణ జ్యోతిని గుర్తించి ఉత్తమ అంగన్వాడి టీచర్గా ఎంపిక చేసినందుకు నిజామాబాద్ ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని రసూల్ బి.. చేతుల మీదుగా ముప్కాల్ మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో కరుణ జ్యోతి కి ప్రశంస పత్రాన్ని అందజేశారు. అనంతరం రసూల్ బి మాట్లాడుతూ ప్రతి అంగన్వాడి టీచర్ ఇలాగే కష్టపడి పని చేస్తే గుర్తింపు వస్తుందని. ఉత్తమ టీచర్ గా ఎంపికవడానికి కృషి చేయాలని ఆమె సూచించారు. ఈ ప్రశంస కార్యక్రమంలో సిడిపివోలు. ఏసిడిపివోలు. సూపర్వైజర్లు. అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్ర పటానికి పూలమాల వేసి అనంతరం బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది





**బెల్లంపల్లి సెప్టెంబర్ 25(అఖండ భూమి):** బెల్లంపల్లి పట్టణంలో జన సంఘ్ వ్యవస్థాపకులు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ గారి జయంతి సందర్భంగా బుధవారం రోజు వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించడం జరిగింది. అనంతరం భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డ ఆదేశానుసారం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్ సూచన మేరకు బుధవారం రోజున జిల్లాలోని ప్రతీ బూతుల్లో జరుగుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శి పట్టి వెంకట క్రిష్ణ తను నివాసం ఉంటున్న బెల్లంపల్లి పట్టణంలోని టేకులబస్తి 99బూతులో ఇంటింటికి తిరిగి బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రజలు బిజెపి మీద ఉన్న అభిమానంతొ ప్రతీ ఒక్కరు బిజెపికి మద్దతుగా ఉత్సహంగా సభ్యత్వ నమోదు చేసుకోవడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. ఏకాత్మ మానవతా వాదం, అంత్యోదయ సిద్ధాంత రూపకర్త శ్రీ పండిట్ దీన్దయాళ్ ఉపాధ్యాయ గారు ఉత్తర్ ప్రదేశ్, మధురలో 1916 సెప్టెంబర్ 25న జన్మించారు. ఒక వ్యక్తి వల్ల మాత్రమే దేశం అభివృద్ధి చెందదు,శక్తి సమూహం వల్ల మాత్రమే దేశం అభివృద్ధి చెందుతుంది అని అంత్యోదయ సిద్ధాంతం ఆధారంగా చిట్ట చివరి వ్యక్తికి ప్రభుత్వ ఫలాలు చెందాలి ఆర్థికంగా అభివృద్ధి చెందాలి అని నమ్మిన వ్యక్తి పండిట్ దీన్దయాళ్ ఉపాధ్యాయ.వారు భౌతికంగా లేకపోయినా వారి ఆశయాలను భారతీయ జనతా పార్టీ కొనసాగిస్తుంది అని బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శి పట్టి వెంకట క్రిష్ణ గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్ కుమార్ బిజెపి పట్టణ అధ్యక్షులు ధార కళ్యాణి బూత్ అధ్యక్షులు రాములు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పసిపిల్లపై లైంగిక దుర్ఘటన జరగడం దురదృష్టం

### మాదిగ పోరాట జాతీయ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25 (అఖండ భూమి):** కామారెడ్డి జిల్లాలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మాదిగ రాజకీయ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ నేషనల్ అధ్యక్షులు బి ఎన్ రమేష్ కుమార్ మాదిగ ఆదేశాల మేరకు ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది కామారెడ్డి జిల్లాలోని ప్రైవేట్ పాఠశాల జీవదాని స్కూల్లో ఆరెండ్ల పసిపాపపై అదే స్కూల్లో నిధులు నిర్వహిస్తున్నటువంటి పిటి నాగరాజు అనే దుర్మార్గుడు ఆరేండ్ల పాప పై అత్యాచారానికి పాల్పడిన వాడు అని వెంటనే శిక్షించాలని మాదిగ రాజకీయ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ డిమాండ్ చేస్తుంది ఆ జీవధాన్ స్కూల్ ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపల్ మీద చర్యలు తీసుకోవాలని మా యొక్క డిమాండ్ ఆ పాపకు న్యాయం జరిగేదాకా ఈ ఉద్యమము ఆపబోమని హెచ్చరిస్తున్నాం. ప్రైవేట్ స్కూల్లో చదవాలని తల్లిదండ్రులు కాయకష్టం చేసుకుంటూ ఆ ఫీజులు కట్టలేక కడుపు చంపుకొని పిల్లలను సదుపిస్తామని అనుకుంటే ఈ స్కూళ్లలో జరిగే ఇటువంటి అగాదాలకు పాల్పడిన వాళ్లను మీద చర్యలు తీసుకోవాలని మేము డిమాండ్ చేస్తున్నాం. మాదిగ రాజకీయ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆరు భాగయ్య మాదిగ డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రెస్ మీటింగ్ లో పాల్గొన్నారు. కోటి అశోక్ అన్న పల్లి సాయిలు ఆర్ రవి కొత్తూరు గంగయ్య ఎం కె బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## డి.ఎస్.పి యు. నాగరాజు ను మర్యాదపూర్వకంగా కలిసిన దూపాడు గ్రామ సర్పంచ్ ఎనిబెర. అనూష రమేష్




**యర్రగొండపాలెం సెప్టెంబర్ 25 (అఖండభూమి):** మార్కాపురం సబ్ డివిజన్ నూతన డి.ఎస్.పి గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్. యు. నాగరాజు గారిని మర్యాదపూర్వకంగా కలిసిన దూపాడు గ్రామ సర్పంచ్ ఎనిబెర. అనూష రమేష్.మంచికి మర్యాదకి విలువలు ఇచ్చే వ్యక్తి మా ప్రాంతానికి రావడం చాలా సంతోషకరం అని అన్నారు.మీ లాంటి వారి సేవలు మా డివిజన్ ప్రజలకు చాలా అవసరం%ౌ%శాంతిభద్రతలకు న్యాయంచేస్తారు అని ఆశిస్తున్నామని అన్నారు ఎనిబెర అనూష సర్పంచ్ దూపాడు గ్రామ పంచాయత్ మార్కాపురం సబ్ డివిజన్ నూతన డి.ఎస్.పి గా బాధ్యతలు స్వీకరించాన డి.ఎస్.పి యు నాగరాజు కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## బేతంచర్ల మండలంలో ప్రారంభమైన పొలం పిలుస్తుంది రా కార్యక్రమం



**సెప్టెంబర్ 25 (అఖండభూమి):** నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం పరిధిలోని బుధవారం పెండేకల్లు గ్రామాలలో పొలం పిలుస్తుందిరా కార్యక్రమం ప్రారంభమైనది. రైతులకు వ్యవసాయ నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడమే పొలం పిలుస్తుంది యొక్క కార్యక్రమం యొక్క ఉద్దేశమని బేతంచెర్ల మండల వ్యవసాయ అధికారి జి కిరణ్ కుమార్ తెలిపారు. అలాగే బేతంచెర్ల మండలం వెటర్నరీ డాక్టర్ రంగస్వామి మాట్లాడుతూ పశువులకు గొర్రెలు, మేకలు, కోళ్లు తదితర జీవరాశులన్నిటికీ సీజనల్ వ్యాధుల పట్ల రైతులందరూ కూడా జాగ్రత్తగా ఉండాలని ఎప్పటికప్పుడు వాటికి టీకాలు అందిస్తూ సాకులు జంతువులన్నిటిని కూడా ఆరోగ్యంగా ఉంచుకోవాలని ఈ సందర్భంగా రంగస్వామి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు మధు, బెన్ని రాజు, ముద్దవరం అగ్రికల్చర్ అసిస్టెంట్ నాగమణి, పెండకల్లు అగ్రికల్చర్ అసిస్టెంట్ జిహాన్ మరియు రైతులు పాల్గొన్నారు.

## మహిళా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తున్నది: జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగ కళ్యాణి

**మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం, ఉచిత విద్యుత్, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ.**
**మహలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు ప్రతి నెల 2500 రూపాయలు ఇవ్వడానికి ప్రణాళిక చేస్తున్నది కాంగ్రెస్ పార్టీ.**
**మహిళా సంక్షేమమే ధ్యేయంగా మహిళా సంఘాలకు అతి తక్కువ వడ్డీతో రుణాలు అందించి ప్రతి మహిళకు ఆర్థిక పురోగతిని అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుంది.**
**మహిళా సంక్షేమం కోసం పని చేస్తున్న కాంగ్రెస్ పార్టీలో ప్రతి ఒక్కరూ సభ్యులు కావాలని మహిళలను కోరిన కళ్యాణి.**

**గోవిందరావుపేట, సెప్టెంబర్25 అఖండ భూమి:** బుధవారం, గోవిందరావుపేట మండల కేంద్రంలో మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, ఆధ్వర్యంలో మహిళల సమావేశం ఏర్పాటు చేయగా అట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగ కళ్యాణి విచ్చేసి మహిళా సాధికారతే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుంది అని, కావున ప్రతి ఒక్క మహిళా కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు చేసుకోవాలని కోరారు.ఈ సందర్భముగా కళ్యాణి గారు మాట్లాడుతూ ప్రతి ఒక్క మహిళను ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో సిఎం రేవంత్ రెడ్డి గారు ముందుకు సాగుతున్నారని, కాంగ్రెస్ పార్టీ వచ్చిన నెలలోపే మహిళకు ఉచిత బస్ ప్రయాణం, గృహ జ్యోతి పథకం ద్వారా ఉచిత విద్యుత్ సౌకర్యం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, మహిళా సంఘాలకు తక్కువ వడ్డీతో డ్వాక్రా రుణాలు అందిస్తున్నది అని, రాబోవు కాలంలో కూడా మహలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు ప్రతి నెల 2500/- రూపాయలు అందించి మహిళలను అభివృద్ధి చేస్తుందని, అలాగే ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇండ్లు కట్టిస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ లక్ష్యమే మహిళా సాధికారత అని అన్నారు. ప్రతి మహిళను ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే ఆలోచనతో ఇందిరమ్మ టిఫిన్ సెంటర్, మహిళా మీ సేవ కేంద్రాలు, మహిళా గ్రూపులకు చిన్న చిన్న కాంట్రాక్టులు అందిస్తూ మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని కాంక్షిస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. కాబట్టి మహిళల అభివృద్ధి కోసం పని చేస్తున్న కాంగ్రెస్ పార్టీలో ప్రతి ఒక్క




మహిళ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు చేసుకోవాలని సూచించారు. కావున మహిళలు అందరూ కూడా కాంగ్రెస్ పార్టీలో సభ్యత్వ నమోదు చేసుకుని మహిళా అభివృద్ధికి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట మండలంలోని జిల్లా, మండల, గ్రామ మహిళా నాయకులు అందరూ పాల్గొన్నారు.

## పాలకుల్లో లోపించిన చిత్తశుద్ధి అసంపూర్తిగా నిలిపివేసిన మారిక రోడ్డు నిర్మాణం

### రోడ్డు వర్షాలకు కొట్టుకుపోయి రాకపోకలకు నరకం చూస్తున్న వైనం శ్రమదానంతో రోడ్డును బాగు చేసుకుంటున్న గ్రామస్తులు

**వేపాడ సెప్టెంబర్ 25 (అఖండభూమి):** నేతలు ఓట్లు కోసం పడరాని పాట్లు పడతారు. పదే పదే ఓటర్ల ప్రసన్నం కోసం రాత్రి పగలు అనకుండా వారి వెంట పడతారు.ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఓట్ల కోసం నోట్లు కూడా పంచుతారు. లేని పోని హామీలు కూడా ఇచ్చి అధికారంలోకి వస్తారు. అందలం ఎక్కగానే హామీల అమలును పక్కన పెడతారు. అధికారదర్పంతో ఓట్లు కోసం ఖర్చు చేసిన సొమ్మును రాబట్టే పనిలో మునిగితేలుతారు. ఇదీ నేటి తరం నేతల తీరు. ఒక పార్టీ కాదు, అన్ని పార్టీల తీరు ఇదే. అయితే నేతల తీరే కాదు చాలామంది ఓటర్ల తీరూ అలాగే ఉంది. అందుకే గెలిపించిన నాయకులను ప్రశ్నించే హక్కు, ధైర్యం మనకు లేకుండా పోతోంది. ఎన్నికలో ఖర్చు చేసిన సొమ్మును వారు రాబట్టుకుంటున్నారు. కానీ మనం మాత్రం ఓటర్లగానే మిగిలిపోతున్నాం. వివరాల్లోకి వెళ్తే మండలంలోని కరకవలస పంచాయతీ శివారు మారిక గిరిజనుల పరిస్థితి నేతల తీరుకు




అద్దంపడుతోంది. మారిక గిరిశిఖరంపై దశాబ్దాల తరబడి గిరిజనులు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. పంచాయతీ కేంద్రానికి మారిక గ్రామం సుమారు 10.60 కిలోమీటర్ల దూరంలో ఉంది. కొండపైకి రాకపోకలు సాగించేందుకు రోడ్డు సౌకర్యం లేకపోవడంతో గిరిజనులు నిత్యం నరకం చూస్తున్నారు.2014 లో ఎస్ కోట ఎమ్మెల్యే గా గెలుపొందిన కోళ్ల లలితకుమారి గిరిజనులు దుస్థితిని గమనించి రోడ్డు సౌకర్యం కల్పించేందుకు నిధులు మంజూరు చేయించారు. కానీ అటవీశాఖ అనుమతులు లేక 2 కిలోమీటర్ల పొడవున తారు రోడ్డు వేసి చేతులు దులుపుకున్నారు.2019 లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం తారు రోడ్డు నుంచి రోడ్డు పనులు ప్రారంభించారు. సుమారు నాలుగు కిలోమీటర్ల మేర రోడ్డు ఫార్మేషన్ చేసి వాళ్లు చేతులు దులుపుకున్నారు. ఇపుడు మరలా టీడీపీ అధికారంలోకి రావడం ఎమ్మెల్యేగా మళ్లీ కోళ్ల లలితకుమారి గెలవడం శుభపరిణామం అని చెప్పక తప్పదు. అయితే ప్రస్తుతం వర్షాలు పుష్కలంగా కురుస్తుండటం వల్ల వేసిన నాలుగు కిలోమీటర్ల రోడ్డు వర్షాలకు కొట్టుకుపోయి రాకపోకలకు తీవ్ర ఆటంకం కలుగుతుంది. దాంతో పట్టించుకోవలసిన నాయకులు ముఖం చాటేస్తుండడంతో చేసేది లేక గిరిజనులు శ్రమదానంతో రోడ్డును బాగు చేసుకునే పనిలో పడ్డారు. ఓట్ల కోసం కొండపైకి నడిచి వచ్చిన నేతలు మా కష్టాలు తెలుసుకొని కూడా పట్టించుకోక పోవడం నేతల చిత్తశుద్ధికి అద్దం పడుతుందని చెప్పక తప్పదు.

## అనుమతులు లేని చెరువులకు కరెంట్ సరఫరా నిలిపివేత

### జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్.

**అమలాపురం సెప్టెంబర్ 25 (అఖండభూమి):** సర్వే నెంబర్లు,అనుమతులు లేకుండా దేవాదాయ తదితర ఆక్రమిత భూములలో నిర్వహి స్తున్న అక్రమ ఆక్వా చెరువుల కు విద్యుత్ సరఫరాను నిలుపుదల చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ట్రాన్స్కో, మత్స్య శాఖ,పోలీస్ విభాగాలను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్,జాయింట్ కలెక్టర్, జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో మత్స్యశాఖ, రెవెన్యూ శాఖ సిబ్బందితో ఆక్రమిత చెరువుల నివేదికలను పరిశీలించి వాటి నియంత్రణకై చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మల్కిపురం,రాజోలు,మామిడి కుదురు మండలాలలో 688 ఎకరాలలో విస్తరించి 292 రైతుల ఆధీనంలో సాగవుతు న్న ఆక్వా రంగానికి సంబంధిం చి రెవెన్యూ సర్వే జలవనరు లు,మత్స్యశాఖ,సచివాలయ సిబ్బంది బృందాలుగా ఏర్పడి క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించ డం జరిగిందని తెలిపారు. సర్వే నెంబర్లు గ్రామాల వారీగా భూముల స్థితిగతులపై క్షుణ్ణం గా సమీక్షించారు.ఆ ప్రకారం సముద్ర తీరానికి 200 మీటర్లు 500 మీటర్లు లోపల ఉన్న చెరువులు విస్తీర్ణం భూస్వభా వం,సర్వే నెంబర్లు ఉన్నవి, సర్వే నెంబర్లు లేని భూముల లో దేవాదాయ ధర్మాదాయ శాఖ,పట్టా భూమి,జిరాయితీ భూమి,గయ్యాళి వారీగా విశ్లేషించి ఆక్రమిత చెరువుల నిర్వహణపై అడ్డుకట్ట వేసేందు కు చర్యలకు ఉపక్రమించామ న్నారు.ఈ నివేదికల ఆధారం గా ఇటీవల జాతీయ హరిత ట్రిబ్యునల్(ఎన్జీటీ) సర్వే నెంబర్లు వారీగా స్టే ఆర్డర్ జారీ చేసిన అక్రమ ఆక్వా చెరువుల కు సంబంధించి వెంటనే అఫి డవిట్ ను ఎన్జీటీకి జిల్లా మత్స్య శాఖ అధికారి సమ ర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.మిగిలిన ఆక్ర మిత అనుమతులు లేని ఆక్వా చెరువులకు విద్యుత్ సరఫరా ను నిలుపుదల చేయాలని ఆదేశించారు.పర్యావరణ పరి రక్షణ సమతుల్యత చట్టాలను ఉల్లంఘించడంతోపాటుగా సర్వే నెంబర్లు లేకుండా అక్ర మంగా తీర ప్రాంతంలో నిర్వ హిస్తున్న అక్రమ ఆక్వా కల్చర్, చేపల చెరువులు అక్రమ ఇసుక తవ్వకాలు కార్యకలా పాల నియంత్రణ పై ప్రత్యేక దృష్టి సారించాలని రెవెన్యూ మత్స్యశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జాతీయ హరిత ట్రిబ్యునల్, తీర ప్రాంత ఆక్వా అధారిటీ నిబంధనలు,కోస్టల్ రీజియన్ జోన్ కాలుష్య నియంత్రణ మండలి వంటి అన్ని రకాల అనుమతులు పొందుతూ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ బి.కృష్ణారావు మాట్లాడుతూ ఆక్రమిత అనాథరైజ్డ్ చెరువుల కు సంబంధించి విద్యుత్ సర ఫరా నిలుపుదల చేసేందుకు అవసరమైన పోలీస్ రక్షణను మత్స్యశాఖ, ట్రాన్స్కో విభాగా లకు కల్పించడం జరుగుతుంద న్నారు.ఈ కార్యక్ర మంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి ని షా%శీ%తి, ఆర్డీవో జి.కేశవర్ధన్ రెడ్డి,జిల్లా మత్స్యశాఖ అధికారి ఎన్. శ్రీనివాస్, ట్రాన్స్కో ఈఈ రవికుమార్,తహశీల్దార్లు మృత్యుంజయరావు, వీఆర్వో లు,సర్వేయర్లు





పాల్గొన్నారు.

## వీధి బాలల నిర్మూలనకై ఆకస్మిక తనిఖీలు

**కర్నూలు ప్రతినిధి సెప్టెంబర్ 25 (అఖండ భూమి)** :దిక్కుమొక్కు లేని చిన్నారులను చేరదీసి వారిని ప్రయోజకులుగా చేయడమే ఈ ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నారు. 25 న కర్నూలు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి, ప్రజా వినియోగ సేవల కోసం శాశ్వత లోక్ అదాలత్ అధ్యక్షులు శ్రీ వెంకట హరినాథ్, దిశ డిఎస్పి కే.శ్రీనివాసచారి, ఏ.సి.యల్. సి. సాంబ శివ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ ఎస్.జూబెద బేగమ్ వారి ఆద్వర్యంలో, వీధి బాలలను గుర్తించడానికి ప్రత్యక్షంగా కదం కదిపారు. సంబంధిత శాఖ అధికారులు, డి.సి.పి.ఓ. శారద, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, జిల్లా ప్రొబేషనరీ అధికారి, పోలీసు, విద్యా శాఖ, జువెనైల్ సంక్షేమం మొదలైన అధికారుల సహకారంతో కర్నూలు పట్టణంలో రెండు బృందాలుగా వెళ్ళి కొత్త బస్టాండ్, పాతబస్టాండ్, జిల్లా పరిషత్, కృష్ణనగర్, ఇండస్ట్రియల్ ఏరియా, రాజ్ విహార్, చెన్నమ్మ సర్కల్, ఆటో నగర్, 1 వ టౌన్ ఏరియాలలో తనిఖీలు నిర్వహించారు. జిల్లాను బాలల స్నేహపూర్వక జిల్లాగా తీర్చిదిద్దాడానికి సిబ్బంది అందరూ సమిష్టిగా పనిచేయాలని చెప్పారు. ఆయా ప్రదేశాలలో ముమ్మరంగా తనిఖీలు ప్రారంబించారు ఐనా ఎలాంటి బాలకార్మికులు అగుపించలేదు. ప్రజా వినియోగ సేవల కోసం శాశ్వత లోక్ అదాలత్ అధ్యక్షులు శ్రీ వెంకట హరినాథ్ మాట్లాడుతూ ప్రజా ప్రయోజనాల శాశ్వత న్యాయపీఠము సామరస్య పూర్వక పరిష్కారాన్ని సూచించే సంస్థ అయితే ఉభయ పార్టీలు ఏకాభిప్రాయానికి రాకపోతే శాశ్వత లోక్ అదాలత్ కేసులోని పూర్వాపరాలను సమీక్షించి విచారణ చేసి తీర్పు చెప్తుందని తెలిపారు.





## ఘనంగా భగత్ సింగ్ జయంతి





**వెల్దుర్తి సెప్టెంబర్ 25 (అఖండ భూమి) :** ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెల్దుర్తి మండల కమిటీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో తలసేమి చిన్నారుల కోసం స్వచ్ఛంద రక్త దాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ స్వచ్ఛంద రక్త దాన శిబిరం ప్రారంభించు కావున తలసీమ చిన్నారి పిల్లల ప్రాణాలు కాపాడుదాం రక్తదానం చేయని ప్రాణదాతలు కండి సీపీఐ మండల కార్యదర్శి టి. కృష్ణ ప్రభుత్వ జూనియర్ కాలేజి (వెల్దుర్తి మండలం) కర్నూల్ జిల్లా మరిన్ని వివరాలకు: క్రిష్ణ :9160326222 శేఖర్:9505131419..

## ఓటర్ల చేర్పులపై రాజకీయ పార్టీలతో సమావేశం



**యర్రగొండపాలెం సెప్టెంబర్ 25 (అఖండభూమి):** యర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలో ఓటర్ల చేర్పులపై రాజకీయ నాయకులతో బుధవారం నియోజకవర్గ ఎన్నికల అధికారి ఎంవి సత్యనారాయణ సమావేశం నిర్వహించారు. ఎస్ఎస్ఆర్ 2025కకు సంబంధించి జరిగిన ఈ సమావేశంలో సత్యనారాయణ మాట్లాడుతూ 2025 జనవరి ఒకటో తేదీ నాటికి 18 సంవత్సరాలు వయసుః కలిగిన వారంతా ఓటు హక్కు నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. చనిపోయిన వ్యక్తులు ఓటును శాశ్వతంగా వలస వెళ్లిన వారి ఓటర్లను జాబితా నుంచి తొలగించాలన్నారు. పోలింగ్ కేంద్రానికి నాలుగు కిమీ దూరంలో ఉన్న ఓటర్లు తమ ఓటు హక్కును ఫారం-8 సమర్పించి దగ్గర్లోని పోలింగ్ కేంద్రానికి మార్చుకునేలా చైతన్యం కల్పించాలన్నారు. అనంతరం ఐదు మండలాల తహశీల్దార్లతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డిటి రామకృష్ణ, డిప్యూటి తహశీల్దార్ ఉప్పలపాటి విజయ భాస్కర్, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్, ఎలక్షన్ కంప్యూటర్ ఆపరేటర్లు వెంకట సుబ్బయ్య, బ్రహ్మయ్యలతో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## గురిజేపల్లిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



**యర్రగొండపాలెం సెప్టెంబర్ 25 (అఖండభూమి):** యర్రగొండపాలెం మండలంలోని మొగుళ్ళపల్లి, గురిజేపల్లి గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు అందరూ ఆయా గ్రామ రైతులతో కలిసి గ్రామాల్లో సాగు చేస్తున్న ప్రత్తి, మిరప, కంది పొలాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. మండల వ్యవసాయ అధికారి కెవి శేషారెడ్డి మాట్లాడుతూ పొలం పిలుస్తోంది కార్యక్రమం ప్రతి మిరప పంటలలో నాటిన వారు మొదటి నుండి పురుగు, తెగుళ్ల మందులు వాడకుండా. సూక్ష్మ పోషక ఎరువులు, లింగకర్షక బుట్టలు, పసుపు, తెలుపు, నీలం రంగు అట్టలను వాడి రసం పీల్చు పురుగుల ఉధృతి తగ్గించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ యల్ మాల్యాద్రిరెడ్డి, ఎంఎల్డీవో రామయ్య, మార్కెట్ యార్డు ప్రతినిధి శ్రీను, విఏఏ జి జాషువా, ఫయాజ్, విఏఎస్ ఫజుల్లా, రైతులు పాల్గొన్నారు.

### ఆజాద్ ఫౌండేషన్ 50 వేల రూపాయలు

## వరద బాధితులకుఆర్థికసాయం



**అమలాపురం సెప్టెంబర్ 25 (అఖండభూమి):** విజయవాడ లో వచ్చిన వరద బాధితులకి ఆజాద్ పౌండేషన్ 50,000వేల రూపాయలు సి.ఎమ్. రిలీఫ్ ఫండ్ కి కలెక్టర్ మహేష్ కూమార్ కి ఆజాద్ పౌండేషన్ సభ్యుల చేతుల మీదుగా అందచేసారు.వరద బాధితులకి పౌండేషన్ సభ్య లు మాకిరెడ్డి పూర్ణిమ,శ్రీరామ్ పబ్లిక్ స్కూల్ గణేష్ స్వయం గా వెళ్ళి సేవలు చేశారని తమ వంతు సహాయంగా 50,000 చెక్ ని అందచేసినట్లు గా ఆజాద్ పౌండేషన్ అధ్యక్షుడు యల్లమిల్లి ఆజాద్ నాగసుధా కొండలరావు( కొండ) తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో ఆజాద్ పౌండేషన్ అధ్యక్షుడు ఆజాద్ నాగసుధా కొండ, అడ్డాల గోపాలకృష్ణ, రంకిరెడ్డి కాశీ విశ్వనాథ్,ఆకెళ్ల నారాయ ణ మూర్తి,వంటెద్దు బాబి, నిమ్మకాయల సుబ్బారావు, రాకుర్తి పట్టాభి రామయ్య, అడబాల బుజ్జి, కొత్తపల్లి వంశి, తదితరులు పాల్గొన్నారు.

## దారిలేని కాలనీ కి రోడ్డు నిర్మిస్తాం

**అయితాబత్తుల ఆనందరావు**



**అమలాపురం సెప్టెంబర్ 25 (అఖండభూమి):** జనిపెల్ల న్యూ కాలనీ (దారిలేని కాలనీ)కి రోడ్డు నిర్మించాలని కోరుతూ,మౌలిక సదుపాయాలు కల్పిం చాలని, బుధవారం ఉదయం,బహుజ న్ సమాజ్ పార్టీ.అమలాపురం నియోజకవర్గం ఇంచార్జ్ పొలమూరి మోహన్ బాబు ఆధ్వర్యంలో,కాలనీ ప్రజలంద రూ,ఎమ్మెల్యే ఆనందరావును కలిసి,తాము పడుతున్న కష్టాలను,ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి మొరపెట్టుకున్నా రు,దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ, గత పాలకులు కాలనీకి రోడ్డు వేయడంలో నిర్లక్ష్యం వహించా రని,తన హయంలో కచ్చితం గా రోడ్డు నిర్మిస్తామని,మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, ప్రజలకు హామీ ఇస్తూ, ఆర్డబ్ల్యూఎస్,ఆర్ అండ్ బి, ఎలక్ట్రికల్,అధికారులతో మాట్లాడి,తక్షణం దారిలేని కాలనీకిరోడ్డు వేయడానికి, కరెంటు,మంచినీళ్లు,డ్రైనేజీ, లాంటి మౌలిక వసతుల కల్పనకు,అంచనాలు రూపొం దించాలని,ఆదేశించారు.దీనిపై కాలనీ ప్రజలు ఎమ్మెల్యే ఆనందరావు కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నామగిరి రాజు,వర్రే రాజు, గుగ్గిళ్ళ కుమార్,కె.గౌతమ్ భరత్ సత్తి శ్రీధర్,లావణ్య లక్ష్మి కుమారి,లక్ష్మి,రాజేశ్వరి.పి దుర్గారమేష్, తదితరులు పాల్గొన్నారు.

## నాతవరంలో ఘనంగా దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి



**నాతవరం సెప్టెంబర్ 25 అఖండ భూమి:** నాతవరం మండల కేంద్రంలో సెప్టెంబర్ 25 బుధవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఎర్ర సూర్యనారాయణ మాట్లాడుతూ జన సంఘ వ్యవస్థాపకులు దీన్ దయాల్ ఉపాధ్యాయ ఆశయాలతో పార్టీని ముందుకు తీసుకువెళ్లాలని కార్యకర్తలు నాయకులు సమన్వయంతో పనిచేయాలని సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అందరూ పాల్గొని సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గవిరెడ్డి త్రినాథ్ సవి కుమారస్వామి, గంప సత్యనారాయణ వేమల సూర్యనారాయణ, చింతకాయల చిట్టిబాబు, వానపల్లి భవాని, ఋషి లక్కోజు విక్రమ్, మురళి పేరూరీ బుల్లి దొర, అంకం రెడ్డి నవీన్, చుక్కా రాంబాబు, బిజెపి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా చెకుముకి సైన్స్ పోటీలు



**యర్రగొండపాలెం సెప్టెంబర్ 25 (అఖండభూమి):** జన విజ్ఞాన వేదిక యర్రగొండపాలెం మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో బుధవారం పాఠశాల స్థాయి సైన్స్ చెకుముకి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ ఎం కృష్ణ, శేఖర్ లు మాట్లాడుతూ ఆదిమ మానవుని నుండి ఆధునిక మానవుల వరకు జరిగిన అన్ని పరిణామాలకు సైన్స్ ప్రధాన కారణమన్నారు. శాస్త్రీయ ధృక్పదం ప్రతిభింభించేలా జన విజ్ఞాన వేదిక ముందడుదు వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో పి ఆంజనేయులు, ఎంఈవో-2 మల్లు నాయక్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు పిచ్చిరావు, అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా అడుగులు వేద్దాం

### డాక్టర్ గ్లోరి యానెట్ సౌపాటి



**పిట్టల వాని పాలెం సెప్టెంబర్ 25 (అఖండ భూమి) :** మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన గ్రామసభలులో భాగంగా స్థానిక శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ ఆదేశాలతో పిట్టల వాని పాలెం మండలం సంగుపాలెం గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ బుధవారం నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ గ్లోరి యానెట్ సౌపాటి మాట్లాడుతూ వందరోజుల పరిపాలనలో ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేయడం జరిగినది. సామాజిక పింఛన్లు వేయి రూపాయలు పెంచుట ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీకు జీతాలు చెల్లించుట మెగాడీఎస్సీకి ఆదేశాలు ఇవ్వడం ప్రకృతి విపత్తు వరదలను ఎదుర్కోవటం ఇంకా ఎన్నో మంచి కార్యక్రమాలు చేయుట ఈ వంద రోజుల పరిపాలనలో జరిగినది. ఇకముందు స్త్రీలకు ఉచిత బస్సు ప్రయాణము, మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వటం, వరదలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించుట, రోడ్లు మరమ్మతులు వేగవంతం చేయుట, 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చుటకు ప్రణాళికలు సిద్ధపరుచుట ఇంకా అనేక కార్యక్రమాలకు ప్రతిపాదనలు చేయుట గురించి వివరించారు. మరి ముఖ్యంగా స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా అధికారులు, మనందరం కలిసి పని చేయాలని సూచించారు. గతంలో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు విజన్ 2020 అంటే చాలా మంది నవ్వుకున్నారు కానీ 2019 కి అభివృద్ధి చేసి చూపించిన విజనరీ నాయకుడు మన గౌరవ ముఖ్యమంత్రి. ఇప్పుడు స్వర్ణాంధ్ర 2047 అనే విజన్ తో మనమందరం ముందుకు వెళ్లాలని స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలను చేరుటకు మనమందరం కలిసి పనిచేయాలని, ఇదే లక్ష్యంతో పరుగులు పెడుతున్న మన విజనరీ నాయకులు శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ గారు 2029 కల్లా బాపట్లను అభివృద్ధి పథంలో నడిపించి, బాపట్లను రాష్ట్రంలో ప్రత్యేకమైనదిగా చూపించాలనే లక్ష్యంతో ఈ 100 రోజుల ప్రజా పరిపాలనే ముఖ్యంగా పనిచేస్తున్నారు.గ్రామ సభ ఉద్దేశం సభలలో సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కారం చేయాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి శేషాంబ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందాలనేది ప్రభుత్వ లక్ష్యం అని వివరించారు. వంద రోజులు పరిపాలన గురించి వివరించారు. గ్రామ సెక్రెటరీ సుజాత మాట్లాడుతూ ఇది మంచి ప్రభుత్వం అని చెప్పగా సభ మొత్తం ఏకగ్రీవంగా ఇది మంచి ప్రభుత్వం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి శేషమాంబ, వివిధ శాఖల అధికారులు, సచివాలయసిబ్బంది మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరి యానెట్ గ్రామ పార్టీ అధ్యక్షులు కడియాల ప్రసాద్ పార్టీ నాయకులు అభిమానులు గ్రామ ప్రజలు ఈ గ్రామ సభకు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అభివృద్ధిని ప్రతిబింబించే విధంగా మండల స్థాయి ప్రణాళికలను రూపొందించాలి

### అన్ని గ్రామాల్లో స్వర్ణాంధ్రఏ2047 గ్రామ సభలు నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు, సెప్టెంబర్ 25 (అఖండ భూమి):** అభివృద్ధిని ప్రతిబింబించే విధంగా మండల స్థాయి ప్రణాళికలను రూపొందించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఎంపిడిఓ లను ఆదేశించారు. బుధవారం సాయంత్రం స్వచ్ఛతా హీ సేవ, ఇది మంచి ప్రభుత్వం, స్వర్ణాంధ్రఏ2047 కార్యక్రమాల నిర్వహణపై జిల్లా,మండల స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల స్థాయి ప్రణాళికలను మొక్కుబడిగా కాకుండా త్రాగునీరు, పరిశ్రమలు, వ్యవసాయం, ఉపాధి కల్పన తదితర అన్ని అంశాలను క్రోడీకరించి సమగ్రాభివృద్ధి దిశగా రూపొందించాలని అధికారులకు సూచించారు.. అదే విధంగా జిల్లా స్థాయి ప్రణాళికలను రూపొందిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఇది మంచి ప్రభుత్వం, స్వర్ణాంధ్రఏ2047 కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు ఎన్ని గ్రామ సభలు నిర్వహించారు, ఇంకా ఎన్ని గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించాల్సి ఉంది,ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి సంబంధించి ఇంటింటికీ కరపత్రాలు, స్టిక్కర్లు ఎన్ని పంపిణి చేశారు, స్వర్ణాంధ్రఏ2047 కి సంబంధించి %ు=% కోడ్ ద్వారా ఇప్పటివరకు ఎంతమంది ఫీడ్ బ్యాక్ రిపోర్ట్ తీసుకున్నారు అని కలెక్టర్ అన్ని మండలాల ఎంపిడిఓ లను, మున్సిపల్ కమిషనర్లను అడిగి తెలుసుకున్నారు.అన్ని మండలాల ఎంపీడీవోలు గ్రామసభలు, కరపత్రాలు, స్టిక్కర్ల పంపిణీ బాగా చేశారని కలెక్టర్ ఎంపీడివోలను అభినందించారు. అదే విధంగా స్వర్ణాంధ్రఏ2047 కి సంబంధించి %ు=% కోడ్ ద్వారా తీసుకుంటున్న ఫీడ్ బ్యాక్ రిపోర్ట్ లో మరింత పురోగతి సాధించాలని కలెక్టర్ సూచించారు.స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 4,876 కార్యక్రమాలు జరిగాయని, ఇందులో ఆలూరు, ఆస్పరి, మద్దికెర, పెద్దకడబూరు, తుగ్గలి మండలాలు మాత్రమే 100 శాతం లక్ష్యాలను సాధించాయన్నారు. ఆదోని, సి.బెలగల్, చిప్పగిరి, గోనెగండ్ల, గూడూరు, హొలగుంద, కల్లూరు, కోడుమూరు, కౌతాళం, కృష్ణగిరి, కర్నూలు రూరల్, నందవరం, మంత్రాలయం, ఓర్వకల్లు, వెల్దుర్తి, పత్తికొండ, ఎమ్మిగనూరు మండలాల్లో ఇంకా పెండింగ్ లో ఉన్నాయని, అత్యధికంగా కర్నూల్ రూరల్, కృష్ణగిరి మండలాల్లో ఎక్కువ కార్యక్రమాలు పెండింగ్ లో ఉన్నాయని, రేపటి లోపు 100 శాతం లక్ష్యాలు సాధించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. టెక్నికల్ ఎర్రర్ ఉండడంతో నివేదికలు అప్డేట్ అవ్వడం లేదని ఎంపిడిఓ లు కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా వాటిని హెడ్ ఆఫీస్ లో మాట్లాడి సరి చేయించాలని డిపిఓ ను కలెక్టర్ ఆదేశించారు.క్యూఆర్ కోడ్ ద్వారా 45656 మంది ప్రజల అభిప్రాయాల సేకరణ ఇప్పటివరకు జిల్లాలో 567 గ్రామసభలు నిర్వహించడం జరిగిందని, ఇందులో 1.39 లక్షల మంది ప్రజలు పాల్గొన్నారన్నారు.. 6.72 లక్షలు స్టిక్కర్స్, 6.65 లక్షలు కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేయడం జరిగిందన్నారు. 4245 మంది విద్యార్థులు, 11293 మంది రైతులు, 10538 మంది సెల్ఫ్ ఎంప్లాయిడ్/ బిజినెస్ వర్గాలు, 5312 మంది ప్రైవేట్ ఉద్యోగులు, 9849 మంది ప్రభుత్వ ఉద్యోగులు, 4419 మంది ఇతరులు మొత్తం 45656 మంది క్యూఆర్ కోడ్ ద్వారాస్కాన్ చేసి ప్రణాళికల రూపకల్పనపై తమ అభిప్రాయం తెలియచేశారని కలెక్టర్ పేర్కొన్నారు.టెలికాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ డా.బి నవ్య, జిల్లా అధికారులు,స్పెషల్ ఆఫీసర్ లు,మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీలను చులకనగా మాట్లాడిన మల్లాడి రాజు బహిరంగంగా క్షమాపణ చెప్పాలి



**యానాం సెప్టెంబర్ 25 (అఖండభూమి):** ఎస్సీలను చులకనగా మాట్లాడిన యానం నియోజకవర్గం సావిత్రి నగర్ కు చెందిన మల్లాడి రాజు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని ధరియాలతిప్ప ఎస్సీ నాయకులు సథతి శ్రీనివాసరావు, సథతి లోకేష్,మెల్లం శ్రీనివాసరావు,మోకా బుజ్జి తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సీ- నాయకులు మాట్లాడుతూ సావిత్రి నగర్ కు చెందిన మల్లాడి రాజు అనే వ్యక్తి ఎస్సీలు మల్లాడి కృష్ణారావు అనే వ్యక్తి వల్లనే ఎస్సీలు చైర్మన్ పదవులు మిగతా పదవులు అనుభవిస్తున్నారని మరియు మల్లాడి కృష్ణారావు వల్లే బతుకుతున్నారని మల్లాడి రాజు చెప్పడం జరిగింది... ఎస్సీలు ఎవరి దయవలన జీవనం సాగించడం లేదని మల్లాడి రాజు చాలా దారుణమైన పదజాలం వాడారని ఎవరి దయతోను- బిక్షంతోను ఎస్సీలు జీవితాలను కొనసాగించడం లేదని ఎస్సీలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో మా హక్కులు మాకు ఉన్నాయని మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు గాని, సావిత్రి నగర్ లో నివాసం ఉంటున్న మల్లాడి రాజు గాని మాకు హక్కులు ఇవ్వలేదని అది తెలుసుకుంటే మంచిగా ఉంటుందని లేనియెడల తగిన బుద్ధి చెప్పవలసి వస్తుందన్నారు. అంతేకాకుండా తన మాటల తూటాల వలన ఎస్సీ కులస్తుల మనోభావాలను దెబ్బతీసాయని దీనిని పరిగణలోకి తీసుకుని బహిరంగంగా క్షమాపణ చెప్పాలని కోరారు. లేనిపక్షంలో కఠినమైన నిర్ణయాలు ఎస్సీ కులస్తుల తరఫున ఎదుర్కొనవలసి వస్తుందని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వల్లే మొత్తం భారతదేశ ప్రజలందరూ రాజ్యాంగ హక్కులను పౌర హక్కులను వినియోగించుకుంటున్నారని ఆయన రాసిన రాజ్యాంగమే ఇతర దేశాలలో కూడా నడుస్తుందని ఎస్సీలు బాబా సాయి అంబేద్కర్ వల్ల ఆయన రచించిన హక్కుల వల్ల మల్లాడి కృష్ణారావు ఆ హక్కులను వినియోగించుకుంటున్నారు తప్ప ఎస్సీల ఓటు బ్యాంకు లేకపోతే 25 సంవత్సరాల అధికారం ఎక్కడుంటుందని మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు మంత్రి పదవులు అనుభవించారని దానికి కారణం ఎస్సీ లేనని ఈరోజు ఉన్నత స్థాయిని మర్చిపోయి ఎస్సీలను తక్కువ చేసి మాట్లాడిన మల్లాడి రాజుకు మాట్లాడిన మాటకు ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి సమాధానం చెప్పవలసి వస్తుందని, ఏ పదవిలేని ఈ మల్లాడి రాజు ఏ రాజకీయ నాయకుడిని అయితే చూసుకొని ఎస్సీలను విమర్శించారో దీనికి వివరణ ఇవ్వాలని కోరారు.ఎస్సీలు వల్లే మల్లాడి ఎమ్మెల్యే/మంత్రి అయ్యాడని మర్చిపోకు రాజు అని ఆడ-మగ కోతకెళ్ళి పంట పొలాలకు వెళ్లి డిఆర్డిఏ వర్క్ చేసి వచ్చిన ఆదాయంతో మల్లాడి కృష్ణారావుకు ఎన్నికలకు ఖర్చుపెట్టి ఎమ్మెల్యే/మంత్రిని చేసింది ఎస్సీలే అని అంతేగాని మల్లాడి కృష్ణారావు ఎవరు మాకు పదవులు ఇవ్వడానికి,మాకు పదవులు వచ్చినా- ఉద్యోగాలు వచ్చినా- గౌరవంగా బతుకుతు ఉన్నాము అంటే దానికి కారణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.. ఎస్సీల కోసం ఎవరైనా మాట్లాడేపుడు ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని లేనియెడల కఠిన చర్యలు తప్పదని ఎస్సీలను చులకనగా మాట్లాడిన మల్లాడి రాజు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని దరియాలతిప్ప ఎస్సీ- నాయకులు సథతి శ్రీనివాసరావు, సథతి లోకేష్ ,మెల్లం శ్రీనివాసరావు,మోకా బుజ్జి,ఈ సందర్భంగా తెలిపారు.

# పీజీఆర్ఎస్ వ్యవస్థను పటిష్టం చేయండి

### పిజిఆర్ఎస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల,సెప్టెంబర్ 25 (అఖండ భూమి):** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన దరఖాస్తులకు సరియైన ఎండార్స్మెంట్ ఇవ్వకపోయినా, పొంతనలేని సమాధానాలు ఇచ్చినా, పూర్తి సమాచారం పొందుపరచకపోయినా రీఓపెన్ చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పిజిఆర్ఎస్ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని పీజిఆర్ఎస్ కమాండ్ కంట్రోల్ రూమ్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి పిజిఆర్ఎస్ దరఖాస్తులను ఆడిట్ చేశారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ పిజిఆర్ఎస్ దరఖాస్తులు ఎస్ ఎల్ ఎ వ్యవధి 24 గంటలు, 48 గంటలలో పరిష్కరించాల్సిన సమస్యలపై సంబంధిత అధికారులను అప్రమత్తం చేసి పరిష్కరించాలని సూచించారు. రెవిన్యూ , పోలీసు శాఖలకు సంబంధించి అనేక దరఖాస్తులు రీఓపెన్ అవుతున్నాయని సంబంధిత అధికారులను పిలిపించి తక్షణమే క్లియర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎస్ ఎల్ ఎ వ్యవధి 24 గంటలు మాత్రమే వుండి, పరిష్కరించని అధికారులతో కలెక్టర్ స్వయంగా మాట్లాడి దిశా నిర్దేశం చేశారు. సమస్యలు నిర్ణీత గడువు దాటి వెళ్ళకూడదన్నారు. ఎస్ ఎల్ ఎ 24 గంటలు వరకు వచ్చిన సమస్యలన్నీ పరిష్కారం అయితే పిజిఆర్ఎస్ వ్యవస్థ పటిష్టంగా పనిచేస్తున్నట్లని కలెక్టర్ తెలిపారు. సమస్యలు వచ్చిన వెంటనే పరిష్కరించే దిశలో అధికారులు వ్యవహరించేలా కమాండ్ కంట్రోల్ రూమ్ సిబ్బంది చురుకుగా పని చేయాలన్నారు. సమస్యను పరిష్కరించని పక్షంలో తగు సంజాయితీతో అదే రోజు సాయంత్రం కలెక్టర్ ను సంప్రదించేలా అధికారులకు సూచనలు ఇవ్వాలన్నారు. ఆడిట్ లో సరియైన ఎండార్స్మెంట్ లేని ఎనిమిది దరఖాస్తులను గుర్తించి అసంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టర్, జాయింట్ కలెక్టర్ కార్యాలయాలకు అర్జీలు పంపించి పరిష్కారం కాని సమస్యల జాబితాను తనకు ఇస్తే వాటిని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పిజిఆర్ఎస్ కు సంబంధించి అన్ని పారామీటర్లలో టాప్ 5 లో ఉండేలా పనులు సమర్ధవంతంగా చేయాలని కమాండ్ కంట్రోల్ రూమ్ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు.



# గాంధీ వేషధారణ లో బిక్షాటన చేస్తున్న బాలుడు



**తిరుమలగిరి సెప్టెంబర్ 25 (అఖండభూమి):** తిరుమలగిరి పట్టణ కేంద్రంలో ఓ బాల కార్మికుడు స్వతంత్ర సమరయోధుడైన గాంధీ వేషధారణలో బిక్షాటన చేస్తూ దుకాణాల ముందు సంచరిస్తున్నాడు.నీవు చదువుకోవా..బడికి వెళ్ళవా అని ప్రశ్నిస్తే.? మా అమ్మ నాకు ఈ రంగు వేసి పైసల కోసం బయటికి పంపించిందని బక్కచిక్కిన ఆ బాలుడు చెప్పాడు.చూసినవారు మాత్రం ఓ మహనీయుని వేషధారణలో అడుక్కోవడం బాధాకరమని విచారణ వ్యక్తం చేస్తున్నారు.ఇలాంటి వారిని ప్రోత్సహిస్తే చూసే వారికీ బాగుండదని విమర్శలు వెల్లువెత్తున్నాయి. అధికారులు స్పందించి ఆ బాలుడిని పాఠశాలలో చేర్పించాలని పలువురు కోరుతున్నారు.

# నూతనంగా ఏర్పాటు చేసిన కూరగాయల మార్కెట్ ను ప్రారంభించిన ఎంపీ,ఎమ్మెల్యే, కలెక్టర్ లు








**బెల్లంపల్లి సెప్టెంబర్ 25(అఖండ భూమి):**బెల్లంపల్లి పట్టణంలో 7.50 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన కూరగాయల మార్కెట్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ అలాగే మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ బెల్లంపల్లి పట్టణ ప్రజలు ఎంతో కాలంగ ఎదురుచూస్తున్న శాశ్వత కూరగాయల మార్కెట్ నిర్మాణ పనులు తొందరగా పూర్తి చేసి వ్యాపారులకు అందజేసిన క్రమంలో ఈ అవకాశాన్ని చిరు వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ వంశీకృష్ణ తెలిపారు. అలాగే ఈ కూరగాయల మార్కెట్ కోసం ఎంతో కృషిచేసి త్వరగా ఈ యొక్క గదుల కేటాయింపునకు కార్యచరణ ఏర్పాటు చేసి గదుల కేటాయింపు చేసినందుకుగాను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను అభినందించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఈ యొక్క కార్యక్రమంలో ఆర్డీవో ఏసిపి ఎమ్మార్వో మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిల్ సభ్యులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మరియు చిరు వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.


## శరీరంలో ఈ 5 సంకేతాలు కనిపిస్తే

# మీ గుండె డేంజర్‌లో ఉన్నట్లే బీకేర్‌ఫుల్



శరీరంలో అనేక సాధారణ సమస్యలు కూడా గుండె వైఫల్యం లక్షణాలు కావచ్చు. కొన్నిసార్లు సాధారణ సమస్యలను విస్మరించడం ప్రాణాలకు ప్రమాదకరం. అందువల్ల, శరీరం ఏదైనా సిగ్నల్ ఇచ్చినప్పుడు, ఏమైనా లక్షణాలు కనిపించినప్పుడు వెంటనే వైద్యులను సంప్రదించాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.గుండె వైఫల్యం అనేది గుండె సంబంధిత వ్యాధి.. ఇందులో రక్తాన్ని పంప్ చేసే గుండె సామర్థ్యం క్రమంగా బలహీనపడుతుంది. ఇది చాలా తీవ్రమైన.. ప్రాణాంతక పరిస్థితి. గుండె వైఫల్యానికి ముందు, శరీరంలో అనేక రకాల సంకేతాలు కనిపించడం ప్రారంభిస్తాయి.. కానీ అవి చాలా సాధారణం.. ప్రజలు వాటిని త్వరగా అర్థం చేసుకోలేరు.. తరచూ వాటిని విస్మరిస్తూ ఉంటారు. దీంతో వారు ఆరోగ్యపరంగా నష్టపోవాల్సి వస్తోంది. ఒక్కోసారి ప్రాణాంతకం కూడా కావొచ్చు..గుండె వైఫల్యానికి ముందు కనిపించే అటువంటి 5 లక్షణాలు ఏంటో తెలుసుకోండి.ఏ రకమైన శ్వాసకోశ వ్యాధి అయినా గుండె వైఫల్యానికి సంకేతం కావచ్చు. శ్వాసలోపం, శ్వాస ఆడకపోవడం వంటి సమస్యలు గుండె వైఫల్యం సమయంలో లేదా అంతకు ముందు కూడా సంభవించవచ్చు. హృద్రోగులు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిని నిర్లక్ష్యం చేయకూడదు. ఇది మరణానికి కూడా దారి తీస్తుంది.కాళ్లు, మోకాళ్లు లేదా చీలమండలలో వాపు ఉంటే, జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే ఇది గుండె సంబంధిత వ్యాధి కూడా కావచ్చు. గుండె బలహీనంగా మారినప్పుడు అది అలాంటి సంకేతాలను ఇస్తుంది. గుండె సరిగ్గా పని చేయనప్పుడు, చీలమండలు, మోకాళ్లు వాపు ప్రారంభమవుతాయి.ఈ రోజుల్లో, చెడు జీవనశైలి, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్ల కారణంగా రోజంతా అలసిపోవడం సర్వసాధారణంగా మారింది. అయినప్పటికీ, అలసట, బలహీనత వంటి లక్షణాలు గుండె వైఫల్యానికి ముందు కూడా కనిపిస్తాయి. అటువంటి పరిస్థితిలో, బలహీనత, అలసటను ఎప్పుడూ తేలికగా తీసుకోకూడదు. హృద్రోగులు ఈ సమస్యను మరింత తీవ్రంగా పరిగణించాలి.దగ్గు లేదా శ్వాసలో గురక వంటి సమస్యలు కూడా గుండె సమస్య లేదా గుండె వైఫల్యానికి ముందు కనిపిస్తాయి.. గుండె సరిగ్గా పని చేయనప్పుడు, ఊపిరితిత్తులలో నీరు చేరడం ప్రారంభించినప్పుడు, దగ్గు లేదా శ్వాసలోపం వంటి లక్షణాలు కనిపించడం ప్రారంభిస్తాయి. అందువల్ల అటువంటి లక్షణాలను ఎప్పుడూ నిర్లక్ష్యం చేయకూడదు.ఇంకా వేగవంతమైన లేదా క్రమరహిత హృదయ స్పందన, వ్యాయామం చేసే సామర్థ్యం తగ్గిపోవడం, బొడ్డు ప్రాంతంలో వాపు కూడా గుండె వైఫల్యానికి ముందు కనిపిస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.

# పొరపాటున మొబైల్‌లో ఈ పని చేయకండి.. యమ డేంజర్.. జైలు శిక్ష తప్పదు!



ఈ రోజుల్లో ప్రతి ఒక్కరి వద్ద మొబైల్ ఫోన్ ఉంది. మారుతున్న టెక్నాలజీ కారణంగా స్మార్ట్‌ఫోన్ ఉండలేనివారు ఎందరో ఉన్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు స్మార్ట్‌ఫోన్‌లోనే మునిగి తేలుతున్నారు.డిపాజిట్ టెక్నాలజీ వచ్చిన తర్వాత బ్యాంకు పనుల నుంచి వివిధ రకాల దరఖాస్తులు.. ఇలా ఒక్కటేమిటి చాలా రకాల పనులు స్మార్ట్ ఫోన్‌లో చేసుకునే రోజులు వచ్చేశాయి. అలాగే ఏ సమాచారం కావాలన్నా క్షణాల్లోనే స్మార్ట్ ఫోన్‌లో తెలుసుకునే వెసులుబాటు ఉంది. వ్యక్తులు ఫోన్ ద్వారా ఏదైనా మంచి లేదా చెడు పని చేయవచ్చు. ఫోన్‌లో దేనిగురించి అయినా సెర్చ్ చేస్తే క్షణాల్లో కళ్ల ముందుంటుంది. అయితే మంచి పనికి వాడడమే కాకుండా చెడు పనులకు కూడా వాడుతున్నవారు చాలా మందే ఉన్నారు.ఎయిర్‌టెల్ వినియోగదారులకు పెద్ద అప్‌డేట్.. కొత్త సర్వీస్ ఈ రాత్రి నుంచే ప్రారంభం!ఈ కారణంగా, మొబైల్ ఫోన్ మంచి, చెడు ప్రభావాలను కలిగి ఉంటుంది. అయితే, మొబైల్ వినియోగదారులుగా చట్ట పరిధిలో ఉంటూనే మన మొబైల్ ఫోన్‌లతో మనం ఏమి చేయగలమో, ఏం చేయలేమో గుర్తుంచుకోవడం చాలా ముఖ్యం.

**ఫోన్‌లో ఇలాంటి పనులు చేయకూడదా?**

సాంకేతికత అభివృద్ధి జీవితాన్ని సులభతరం చేసింది. కానీ దీనికి అనేక ప్రతికూలతలు కూడా ఉన్నాయి. హ్యాకింగ్, బ్యాంకు ఖాతాల్లో మోసం, పిల్లలకు అశ్లీలత వంటి సమస్యలు పెరుగుతున్నాయి. కొంతమంది వినియోగదారులు ఫోన్ ద్వారా అనేక తప్పుడు కార్యకలాపాలు చేస్తూ వారి గురించి ఎవరికీ ఏమీ తెలియదని భావిస్తారు. మీరు మీ ఫోన్‌లో ఏదైనా చట్టవిరుద్ధమైన పని చేస్తే, మీరు చట్టం నుండి తప్పించుకోలేరని గుర్తించుకోండి. కొన్ని సందర్భాల్లో మీరు జైలుకు కూడా వెళ్లవచ్చు. మీరు ఫోన్‌లో ఏమి చేయకూడదో తెలుసుకుందాం.ఈ విషయాలను నివారించడం ముఖ్యం

**చైల్డ్ పోర్నోగ్రఫీ:** ఇది నేరమని, దానికి 3 నుంచి 7 ఏళ్ల వరకు శిక్ష పడుతుందని సుప్రీంకోర్టు స్పష్టంగా చెప్పింది. పిల్లల అశ్లీల చిత్రాలను చూడటం పోక్సో చట్టం ప్రకారం తీవ్రమైన నేరం.బాంబును తయారు చేసే మార్గాన్ని సెర్చ్ చేయడం: మీరు గూగుల్‌లో బాంబును తయారు చేసే మార్గాన్ని సరదాగా వెతికితే, అప్పుడు పరిణామాలు తీవ్రంగా ఉంటాయి. గూగుల్ అటువంటి సెర్చ్ కార్యకలాపాలను తీవ్రంగా పరిగణిస్తుంది. మీ సమాచారాన్ని భద్రతా ఏజెన్సీలతో పంచుకోవచ్చు.

**పైరసీ:** పైరసీ ఖచ్చితంగా చట్టబద్ధం. పైరసీ లను డౌన్‌లోడ్ చేయడం చట్టవిరుద్ధం, అలాగే లక్షల రూపాయల జరిమానా విధిస్తారు.అనుమతి లేకుండా ఇతరుల ఫోటోలు లేదా వీడియోలను షేర్ చేయడం: ఇది గోప్యత ఉల్లంఘన మాత్రమే కాదు, నేరం కూడా. ఇది జైలుకు వెళ్లే అవకాశంతో సహా తీవ్రమైన పరిణామాలను కలిగిస్తుంది. అందుకే ఫోన్‌లో ఇలాంటి పొరపాట్లు చేస్తే జైలు శిక్ష పడే అవకాశం ఉంటుంది.

# జిల్లాలో పటిష్టంగా ఉచిత ఇసుక సరఫరా

## జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి



**నంద్యాల,సెప్టెంబర్ 25 (అఖండ భూమి) :** రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు జిల్లాలో ఉచిత ఇసుక సరఫరాను పటిష్టంగా అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గనులు భూగర్భ శాఖ రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్ కుమార్ కు వివరించారు.బుధవారం సాయంత్రం విజయవాడ నందలి గనులు భూగర్భ శాఖ కార్యాలయం నుండి జిల్లాలలో అమలవుతున్న ఉచిత ఇసుక సరఫరా అంశంపై కలెక్టర్లతో గనులు భూగర్భ శాఖ రాష్ట్ర కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రాష్ట్రస్థాయిలో తీసుకున్న నిర్ణయాలను, జిల్లాలో పాటించాల్సిన చర్యలను వివరించారు. ఇందులో భాగంగా రాష్ట్రస్థాయిలో ఇసుక రవాణాలో ఇటీవల తీసుకున్న నిర్ణయాలు, తీర్మానాలు, బుకింగ్ అనంతరం ఇంకను సరఫరా కావాల్సిన ఇసుక పంపకాలు, ఫెసిలిటేషన్ కేంద్రాలలో గుర్తించిన మరియు గమనించిన కీలక సమస్యలు, ఐ వి ఆర్ ఎస్ రిపోర్టు స్టేటస్, జీఎస్టీ తదితర అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై మార్గదర్శకాలను పవర్ పాయింట్ ద్వారా వివరించారు. అదేవిధంగా జిల్లాస్థాయి ఇసుక కమిటీ మరియు రవాణాదారుల మధ్య సేవాస్థాయి ఒప్పందం అంశం, రవాణా దారుల పనితీరు యొక్క తప్పనిసరి చెల్లింపులో మినహాయింపులు, రవాణా ఖర్చులలో భాగంగా 0-10 కిమీల లోపు, 10 కిమీ పరిధిలో 20 మెట్రిక్ టన్నుల ట్రక్కులకు చెల్లించాల్సిన నిర్ధారిత రేటు, 80 కిమీల పరిధిలో టన్నుల పరిమాణం మరియు కిమీల ప్రకారం రేటు చెల్లింపు తదితరాలను వీసీలో వివరించారు. ఈ సందర్భంగా రవాణా దారుల నమోదు మరియు పోర్టల్ లో సమ్మతిని అందించిన తర్వాతనే ట్రిప్పులు కేటాయించాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ సి . విష్ణు చరణ్, మైనింగ్, రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ దీక్షకు మద్దతుగా పత్తికొండలో పూజా కార్యక్రమాలు నిర్వహించిన చిప్పగిరి రాజశేఖర్



**పత్తికొండలో ( అఖండ భూమి) సెప్టెంబర్ 25:** వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు, జనసేన పార్టీ అధ్యక్షులు రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ గారు చేపట్టిన, దీక్షకు మద్దతుగా, అభిషేకం పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది, జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త చిప్పగిరి రాజశేఖర్ మాట్లాడుతూ, కలియుగ దైవం తిరుపతి తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి వారి లడ్డు అపవిత్రం అయినందున, హిందువుల యొక్క మనోభావాలను ఆటంకం కలిగి నందున ,ఘటనను నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్ష కు మద్దతుగా పత్తికొండ నియోజకవర్గంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నందు వెంకటేశ్వర స్వామికి అభిషేకం పూజలు నిర్వహించడం జరిగింది, వెంకటేశ్వర స్వామి ప్రసాదం ఒక హిందువులే కాదు ముస్లింలు క్రిస్టియన్స్ ప్రతి ఒక్కరు ప్రసాదమును స్వీకరిస్తారు, ఇలాంటి ప్రసాదంలో జంతువుల యొక్క కొవ్వును ప్రసాదంలో కలిపారని తెలిసిన వెంటనే ప్రతి ఒక్కరికి మనోభావాలు దెబ్బతిన్నాయి, అయినా గాని గత పాలకులకు ఎలాంటి చిత్తశుద్ధి అనేది వారిలో కనిపించడం లేదు తప్పు చేసి కూడా మేము తప్పు చేయలేదని ముందుగా వాదించడం సిగ్గుచేటు, ఏది ఏమైనప్పటికీ తప్పు చేసిన వారికి శిక్ష అనుభవించాల్సిందని అన్నారు, అలాగే గత ప్రభుత్వంలో అనేక దేవాలయాల్లో రథములు విగ్రహాలు కూడా ధ్వంసం చేశారు, జగన్మోహన్ రెడ్డికి ఏమాత్రం చిత్తశుద్ధిలేని వ్యక్తి, ఇప్పటికి కూడా వారి నాయకులు చేత మొండిగా వాదించడం తగదన్నారు, చేసిన తప్పులు ఒప్పుకొని మానవత్వం కలిగిన వ్యక్తిగా సమాజంలో నడుచుకోవాలని అన్నారు , ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ నాయకులు చిప్పగిరి సౌజన్య మరియు ఇస్మాయిల్, వీరేష్, అనిల్, విజయ్ కుమార్,రాజు, కార్తీక్,రమణ, సుధాకర్, రవి రాముడు, వెంకటేష్, హరికృష్ణ మరియు కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు

# విలేకరులు అసలు ఎవరు నకిలీలు ఎవరో?

## రిపోర్టర్ల తక్కువ వాహనాలు పై పేర్లు ఎక్కువ

**కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి) సెప్టెంబర్ 25:** నేను విలేకరిని అధికారులే భయపడతారు మీరెంతా నాకు రేట్ తగ్గించి ఇవ్వాలి అంటూ కొందరు చేపల మార్కెట్, కూరగాయలు దుకాణాలు చికెన్ సెంటర్లు వద్ద హల్ చల్ చేస్తున్నారని పలువురు ఆరోపణలు చేస్తున్నారు. కొయ్యూరు, గొలుగొండ మండలా ల్లో కొంతమంది విలేకరులు కాకపోయినా తమకున్న వాహనాలు పై ప్రెస్ అని నేమ్ బోర్డులు పెట్టుకొని దర్జాగా తిరుగుతున్నారు. దీంతో వివిధ డిపార్ట్మెంట్ ల అధికారులు కూడా అసలు ఎవరో కొసరు ఎవరోతెలియని స్థితిలో ఉండవలసిన పరిస్థితి తమకు ఎదురవుతున్నాయని కొందరు అధికారులు అంటున్నారు పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించి కేసులు రాసే సందర్భాల్లో వాటి నుండి తప్పించుకునేందుకు విలేకరిని అని చెప్పుకుంటూ ఎటువంటి కేసులు లేకుండా ప్రయాణాలు చేసేందుకు ఇలా నేమ్ బోర్డులు పెట్టుకొని తిరుగుతున్నారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు ఇలాంటి వ్యక్తులు కారణంగా అనేక సంవత్సరాలగా ఇదే వృత్తిలో ఉంటూ నీతినిజాయితీగా కొనసాగుతూ ఉన్న సీనియర్ జర్నలిస్టులకు సమాజంలోచెడ్డ పేరు తెచ్చే విధంగా వ్యవహరిస్తున్నారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు .మరికొందరైతే దసరాకి, సంక్రాంతికి ఏదో ఒక పేపర్ లో కొంత మొత్తంలో డబ్బులు చెల్లించి జాయిన్.కావడం విలేకర్ అని చెప్పుకుంటూ అధికారులును ప్రసన్నం చేసుకుని పండుగ సీజన్లో పబ్బం గడుపుతున్నారని తెలుస్తోంది. ఇలాంటి నకిలీ విలేకరుల పట్ల పోలీసు అధికారులు కూడా తగిన చర్యలు తీసుకుని అసలు ఎవరు నకిలీలు ఎవరో కనిపెట్టాలని దొంగ గుర్తింపు కార్డులు పెట్టుకొని తిరిగే వ్యక్తులపై కేసులు నమోదు చేయాలని పలువురు కోరుతున్నారు. అలాంటప్పుడే నకిలీల కడప బెడద తగ్గుతుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు

# ప్లాంటేషన్ ఉద్యమంలా చేపడుదాం

## జ్ఞాన భారతి కార్యదర్శి జోహార్ ఖాన్



**ఇచ్చాపురం, సెప్టెంబర్ 25 (అఖండభూమి):** మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ ఉద్యమంలా చేపట్టాలని జ్ఞాన భారతి కార్యదర్శి, సీఈవో జోహార్ ఖాన్ పిలుపునిచ్చారు.సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు స్వచ్ఛత హి సేవా క్యాంపెయిన్ -2024 కార్యక్రమాలలో భాగంగా బుధవారం జ్ఞాన భారతి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సెక్రెటరీ, సీఈవో జోహార్ ఖాన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.విద్యార్థులతో కలిసి ఆయన మొక్కలను నాటారు. వ ఈ సందర్భంగా జోహార్ ఖాన్ మాట్లాడుతూ.. ఈ ఏడాది సీబీఎస్ఈ ఆదేశానుసారం పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపట్టవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. జ్ఞాన భారతి పాఠశాలలో పచ్చదనాన్ని పెంచేందుకు నాలుగు దశాబ్దాలుగా మొక్కలు పెంచే కార్యక్రమాన్ని పాఠశాలలు విజయవంతంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టీ వజ్రపు రమణమూర్తి, ప్రిన్సిపాల్ ఐబి పండా, హెడ్ మిస్ట్రెస్ రషీదా సుల్తానా,మేనేజర్ ప్రమోద్ కుమార్, అదనపు పరిపాలనా అధికారిని సయ్యదా సుల్తానా, ట్రాన్స్పోర్ట్ మేనేజర్ అలీమ్ ఖాన్, వ్యాయామ ఉపాధ్యాయులు కైలాష్ పండా, రాము తదితరులు పాల్గొన్నారు.

# గోపవరం లింగాపురంలో ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమం

## బూత్ కన్వీనర్ "పాడి ధారబాబు"గుమ్మ అజయ్ బాబు



**కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి) సెప్టెంబర్ 25:** సంచలన విజయంతో కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజుల పరిపాలనలోనే అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కే దక్కుతుందని బూత్ కన్వీనర్ గుమ్మ అజయ్ బాబు అన్నారు బుధవారం మండలంలో చిట్టెంపాడు పంచాయతీ గోపవరం, లింగాపురం గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా బూత్ కన్వీనర్ గుమ్మ అజయ్ బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వము ఏర్పడిన వెంటనే ల్యాండ్ టైటిలింగ్ యాక్టింగ్ రద్దు చేశారని అదేవిధంగా నిరుద్యోగి యువతకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు 16,3 47 ఉపాధ్యాయ పోస్టులకు భర్తీకి మెగా డీఎస్సీ ప్రకటించారని అన్నారు అదేవిధంగా పేదవాడికి పట్టెడు అన్నం పెట్టాలని సంకల్పంతో రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లో ఏర్పాటు చేశారని ఆయన అన్నారు త్వరలోనే దీపావళి పురస్కరించుకొని మహిళలకు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం మేరకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు ముందుగా గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో మాజీ ప్రెసిడెంట్ పాడి ధర బాబు, గుమ్మ కొండలరావు, గుమ్మ నాగరాజు,డౌనురు పంచాయతీ నుండి జగన్ బోనంగి సత్యవతి, వనగల స్వామి నాయుడు, బండేని సన్యాసిరావు, సచివాలయ సిబ్బంది వీఆర్వో మధు సర్వేయర్ రాజేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఫ్రెంచ్ భారతీయ రాజకీయ నాయకుడు కామిశెట్టి వేణుగోపాలరావు నాయుడు వర్ధంతి



**యానం సెప్టెంబర్ 25 (అఖండభూమి):** కామిశెట్టి వేణుగోపాలరావు నాయుడు వర్ధంతి సందర్భంగా ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన ప్రాంతీయ పరిపాలన అధికారి మునుస్వామి, ఎస్పీ-రాజశేఖరన్,సీ.ఐ షణ్ముగం,ఎస్సైలు-మురుగానందం,శేరు నూకరాజు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈసందర్భంగా శేరు నూకరాజు మాట్లాడుతూ20వ శతాబ్దం మొదటి భాగంలో ఫ్రెంచ్ పాలనలో యానం మేయర్ మరియు ఎమ్మెల్యే గా వేణుగోపాలరావు నాయుడు పనిచేశారని ఫ్రెంచ్ పాలనలో యానాంలో ఉన్న ఇద్దరు శక్తివంతమైన రాజకీయ నాయకులలో ఆయన ఒకరని సందర్భంగా ఎస్సై- నూకరాజు తెలిపారు.

# ఇంటింటికి ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లు



**వెల్దుర్తి సెప్టెంబర్ 25 (అఖండ భూమి) :** జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధవారం మండల పరిధిలోని రత్నపల్లి గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లు ఇంటింటికి అతికించడం జరిగింది. కార్యక్రమం దత్త పల్లె యువ నాయకులు టిడిపి ఆనందు యాదవ్ ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రితోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఇచ్చిన హామీలు తూచా తప్పకుండా నెరవేర్చిన ఘనత టిడిపి ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. ఇది మంచి ప్రభుత్వం అన్నది మాటలకే పరిమితం కాకుండా చేతలలో చూపించే ఘనమైన ప్రతిభ టిడిపి ప్రభుత్వ నాయకులకు ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి ఓబ్లేస్, కృష్ణవేణమ్మ, రాజ్యలక్ష్మి, మధుబాబు, అశోక్, నవీన్ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బస్ డిపో సాధించడమే లక్ష్యం



**తిరుమలగిరి సెప్టెంబర్ 25 (అఖండభూమి):** తిరుమలగిరి మండలంలో బస్ డిపో సాధించేవరకు పోరాటం ఆగదని, బస్ డిపో సాధించడమే లక్ష్యం అని బస్ డిపో సాధన కమిటీ కన్వీనర్ కడెం లింగయ్య అన్నారు. గురువారం తిరుమలగిరి మండల కేంద్రంలో బస్సు డిపో సాధన కమిటీ ఆధ్వర్యంలో తిరుమలగిరిలో బస్ డిపో నిర్మాణం చేయాలని రెండు గంటలపాటు 200 మందితో రాస్తారోకో నిర్వహించడం జరిగింది. తిరుమలగిరిలో బస్ డిపో నిర్మాణం చేసినట్లయితే తుంగతుర్తి ప్రాంతమంతా అభివృద్ధి అవుతుందని, ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా ఉంటుందని బస్ డిపో సాధన కమిటీ కన్వీనర్ కడెం లింగయ్య పేర్కొన్నారు. ప్రజల సౌకర్యర్థంతో పాటు ఆర్టీసీ కూడా అధిక లాభాలు ఉంటాయని గతంలో బస్ డిపో తిరుమలగిరిలో ఏర్పాటు చేయాలని అనేక పోరాటాలు నిర్వహించిన చరిత్ర ఉందని, తిరుమలగిరి మండల కేంద్రంలో బస్ డిపో సాధించడమే లక్ష్యంగా ఈ ప్రాంత ప్రజలు కంకణం కట్టుకొని ఉన్నారని, కావున సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు తిరుమలగిరిలో బస్ డిపో నిర్మాణం చేయనట్లయితే రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రజలు తిరగబడి సరైన గుణపాఠం చెప్తారని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సంబంధిత అధికారులకు ప్రజాప్రతినిధులకు ఈ ప్రాంతం మీద ఏమాత్రం చిత్త శుద్ధి ఉన్న తక్షణమే బస్ డిపో ఏర్పాటు చేయాలని. ఇక్కడ అనేకమంది విద్యార్థులు, ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు, కొన్ని వేల మంది రోజు ప్రయాణించేటువంటి వనరులు తిరుమలగిరి మండల కేంద్రంలో ఉన్నవి అందుకని ప్రజా అవసరాల దృష్ట్యా ఈ ప్రాంతంలో డిపో ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బస్ డిపో సాధన కమిటీ కన్వీనర్ లింగయ్య ఎస్కే పాషా, సామాజిక తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు సుమన్, నల్గొండ జిల్లా నాయకులు కందుకూరు సోమయ్య, సామాజిక ఉద్యమ నాయకులు కందుకూరి ప్రవీణ్, పోరెళ్ల లక్ష్మయ్య,

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9441626873, 8333857773